

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 06 | సంచిక 259 | ఎడిటర్ : బరిగెల శివ | శుక్రవారం 15, ఆగస్టు 2025 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాజ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్




# జాతీయతపై జాతి వివక్ష



జాతీయబావాన్ని అవమాన పరుస్తున్నది ఎవరు

జాతీయ ఐక్యతకు విరుద్ధంగా నడుస్తుంది ఎవరు

స్వాతంత్ర్య భారతదేశంలో సర్వాధికారాలు సంపన్నులవే

మూగబోతున్న మానవత్వం అనిచివేయబడుతున్న సామాన్యుల హక్కులు

ఒంటినిండా విషయం పెట్టుకొని ఒక్క పూట ఎక్కడలేని జాతీయతను ప్రదర్శిస్తున్నారు

త్రివర్ణ పథకాన్ని ఎగురవేయడానికి అర్హులు ఎవరు...అనర్హులు ఎవరు

మనస్సాక్షిని చంపుకొని దేశాన్ని ఉద్దేశించే సందేశాలు ఇవ్వకండి

దేశంలో సర్వమతాలకు సమానత్వం ఊహించగలమా..

జాతీయత పేరు మీద ఏమన్నా నటిస్తున్నారా..

దేశ సార్వభౌమాధికారం దెబ్బతింటుంది : డాక్టర్ బరిగెల శివ

హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)

దేశం కోసం ప్రాణాలర్పించిన వీర యోధులను స్మరించుకోవడంలో ఎంతో గొప్పఅనుభూతి దాగి ఉందని డాక్టర్ బరిగెల శివ అన్నారు.దేశవ్యాప్తంగా నేడు 78 వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకుంటుండగా జాతీయత భావం అనే అంశం ప్రామాణికంగా మారిపోయిందన్నారు.దేశం కోసం ప్రాణాలర్పించిన త్యాగమూర్తుల గొప్పతనాలకు విరుద్ధంగా నేడు దేశంలో జరుగుతున్న అలజడులను విద్వాంశాలను చూస్తూ ఉంటే భారతదేశంలోని జాతీయత ఎంత స్వార్థానికి చిక్కుబడిపోయిందో అర్థమైపోతుందన్నారు.దేశంలోనే ప్రధాన రాజకీయ నాయకులంతా దేశ అభివృద్ధి గురించి దేశ పాలన గురించి స్వాతంత్ర్యయపు హక్కులు దేశ ప్రజలకు ఏ విధంగా అందించబడుతున్నాయో వాటిని నేడు ప్రస్తావిస్తూ ఉపన్యాసాలాతో కోడిన సందేశాలిస్తూ దేశ ప్రజలకు అన్ని విధాల సౌకర్యాలు కల్పిస్తున్నామని గొప్పలు చెప్పుకుంటారన్నారు.భారతదేశ త్రివర్ణ పతాకాన్ని ఎగరవేయడానికి అర్హులు ఎవరు అనర్హులు ఎవరు అంటూ దేశంలో విపరీతమైన చర్చ సాగుతుందన్నారు.ప్రాణ త్యాగాలతో ఏర్పడిన స్వాతంత్ర్యాన్ని కులాలకు అతీతంగా మతాలకతీతంగా జాతులకు అతీతంగా గౌరవించుకోవాలన్నారు.జాతీయ జెండాను ఎగురవేయడం అనేది కేవలం మహనీయుల త్యాగాలను గౌరవించడమే అన్నారు.దేశ విలువలకు కట్టుబడి నాటి పోరాట యోధులు ప్రాణాలు త్యాగం చేసి దేశానికి స్వాతంత్ర్యాన్ని తెచ్చి పెడితే నేటి పాలకులు అధికారాన్ని అడ్డం పెట్టుకొని అక్రమంగా దోసుకుంటున్నారన్నారు. లౌకికవాదం, హిందూవాదం, జాతీయత వాదం అనే ప్రధాన అంశాల మీద నేటి భారతదేశం ముందుకు సాగుతుండగా అన్నింటిని శాసిస్తున్నది మాత్రం హిందూ వాదమే అన్నారు. ఒకవైపు జనాభా పెరుగుతున్న

- మిగతా 2లో..



**డాక్టర్ బరిగెల శివ**

జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్



## బిహార్‌లో 65లక్షల ఓటర్ల తొలగింపు

జాబితా ఆన్‌లైన్‌లో పెట్టాలని సుప్రీంకోర్టు ఆదేశం

వివరాలు 2లో



## ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ తమ్ముని కూతురు వివాహానికి డాక్టర్ బరిగెల శివ

హైదరాబాద్(జై భీమ్ న్యూస్)

హైదరాబాద్‌లో జరిగిన వైభవోపేతమైన వివాహ వేడుకలో ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ గారి తమ్ముడు కుమార్తె శ్రీజా సత్యజిత్ ల వివాహానికి డాక్టర్ బరిగెల శివ హాజరై,నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఉదయం 11:51 గంటలకు సాంప్రదాయ పద్ధతిలో జరిగిన ఈ వివాహ మహోత్సవానికి పలువురు ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు, సామాజిక రంగ ప్రముఖులు, బంధుమిత్రులు పాల్గొన్నారు. వేడుక ఉత్సాహం,ఆనందం నిండిన వాతావరణంలో కొనసాగింది.ఈ కార్యక్రమం లో ఆరూరి రమేష్, శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాలొగొన్నారు.



## అడ్వకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డి గారితో డాక్టర్ బరిగెల శివ ఆత్మీయ భేటీ

న్యాయస్ఫూర్తికి నూతనోద్దీపన

హైదరాబాద్(జై భీమ్ న్యూస్)

తెలంగాణ రాష్ట్ర గౌరవనీయ అడ్వకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డి గారిని డాక్టర్ బరిగెల శివ ఆత్మీయంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా న్యాయవిజ్ఞానంలో ఆయన లోతైన పరిజ్ఞానం, ప్రజాస్వామ్య పరిరక్షణలో ఆయన అచంచల నిబద్ధత, సమాజ న్యాయ సాధనలో ఆయన చేసిన కృషి గురించి చర్చ జరిగింది. డాక్టర్ బరిగెల శివ మాట్లాడుతూ,“సుదర్శన్ రెడ్డి కేవలం న్యాయవేత్త మాత్రమే కాదు, ప్రజాస్వామ్యానికి కాపలాదారుడు, సమాజ న్యాయానికి శాశ్వత దీపస్తంభం.ఆయన ఆచరణ, ఆలోచనలు నన్ను ఎప్పటికీ ప్రేరేపిస్తాయి” అని పేర్కొన్నారు. ఈ భేటీ,న్యాయం మరియు సమానత్వం కోసం కొనసాగుతున్న ఆయన ప్రయాణానికి మరింత ఉత్సాహాన్ని నింపిందని డాక్టర్ శివ తెలిపారు.

## భారీ వర్షాల నేపథ్యంలో పట్టిష్ట చర్యలు తీసుకోవాలి

రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



వివరాలు 6లో

జై భీమ్ న్యూస్ హన్మకొండ

వాతావరణ శాఖ సూచనల ప్రకారం రాష్ట్రంలో అల్పపీడనం వల్ల కురిసే భారి నుంచి అతి భారీ వర్షాల వల్ల ఎక్కడ ప్రాణ నష్టం సంభవించకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి. మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి హైదరాబాద్ సచివాలయం నుంచి భారీ వర్షాల నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, యూరియా నిల్వల పై సీఎస్ కే. రామ కృష్ణా రావు తో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశానికి సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్

- మిగతా 2లో..



## సిఎం రేవంత్‌తో అందెశ్రీ, రాహుల్ సిప్లిగంజ్ భేటీ

హైదరాబాద్,ఆగస్ట్14(జై భీమ్ న్యూస్):

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని జూబ్లీహిల్స్ నివాసంలో ప్రముఖ కవి అందెశ్రీ, గాయకుడు రాహుల్ సిప్లిగంజ్‌లు వేర్వేరుగా కలిశారు. కేవలం మర్యాదపూర్వకంగానే కవి అందెశ్రీ,సింగర్ రాహుల్ సిప్లిగంజ్‌లు కలిశారు. వీరికి శాలువా కప్పి సిఎం అభినందించారు. ఇటీవల రాహుల్‌కు ప్రభుత్వం కోటి రూపాయల నజరానా ప్రకటించింది. అలాగే అందెశ్రీ గీతం తెలంగాణ గీతంగా అలరారుతోంది.



# జాతీయతపై 'జాతి' వివక్ష

మొదటి పేజీ తరువాయి

భారతదేశంలో ప్రాణాలకు విలువ లేకుండా పోతుందన్నారు.చట్టాలు,న్యాయ స్థానాలు,ప్రభుత్వాలు,భారతదేశ స్వాతంత్ర్యయాన్ని గౌరవించడంలో ఎంత నిజాయితీని ప్రదర్శిస్తున్నాయో ఆత్మ పరీక్ష చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.ప్రపంచవ్యాప్తంగా భారతదేశ స్వాతంత్ర్య దినోత్సవానికి ప్రత్యేకమైన గౌరవ మర్యాదలు ఉన్నాయని వాటిని అపహాస్యం చేసే స్థాయికి నేటి రాజకీయాలు దిగజారిపోయాయన్నారు.ఒకవైపు ప్రజల ప్రాణాలను తోడేస్తూ జాతీయత భావం అంటూ ప్రసంగాలు చేయడం బడే విడ్డూరంగా ఉందన్నారు.దేశంలోని నేటి పరిస్థితులు ఎటువైపు దారితీస్తున్నాయో దేశాన్ని పాలిస్తున్న పాలకులకు దేశాన్ని శాసిస్తున్న నాయకులకు దేశానికి రక్షణగా నిలుస్తున్న చట్టాలకు, న్యాయస్థానాలకు ప్రభుత్వ వ్యవస్థల అధికారులకు అర్థం కాకుండా పోతుందన్నారు.ప్రపంచ దేశాల అభివృద్ధితో పోల్చుకుంటే భారతదేశం చాలా వెనుకబడిపోయిందన్నారు.ఒకప్పుడు భారతదేశ స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఎంతో గర్వంగా మరెంతో సగర్వంగా జరుపుకునే వారన్నారు.జాతీయత భావాలకు అద్దం పట్టినట్టుగా దేశపాలకుల పరిపాలనలు కొనసాగేవన్నారు.నేడు దేశవ్యాప్తంగా జరగబోయే స్వాతంత్ర్య దినోత్సవంలో నాయకులు పాలకులు ప్రభుత్వ అధికారులు ఎక్కడలేని జాతీయత భావాన్ని కలిగి ఉన్నట్లు వ్యక్తిగత భావాలను సభలపై వ్యక్తపరుస్తున్నారన్నారు. జాతీయత పేరు మీద రాజకీయ నాయకులు వినూత్నంగా నటిస్తున్నారని దేశ ప్రజలు భావిస్తున్నారన్నారు.దేశంలో జరుగుతున్న భయంకరమైన విధ్వాసాలన్నింటిని ప్రజాసేవగా పేరు మార్చి బలవంతంగా ప్రజలను నమ్మించే ప్రయత్నాలు చేస్తున్నారన్నారు.78 సంవత్సరాల స్వతంత్ర్య భారతదేశంలో 2025 సంవత్సరంలో జరిగిన భయంకరమైన ప్రాణ నష్టం ఎప్పుడూ జరిగి ఉండదన్నారు.నాటి స్వాతంత్ర్య సమరయోధులు పోరాటాల్లో ప్రాణాలను వదిలితే నేటి రాజకీయ నాయకులు రాజకీయాల్లో సంపాదనకు మరిగారన్నారు.దోచుకున్నోనిదే రాజ్యం బలమున్నోనిదే సామ్రాజ్యం అనే విధంగా నేటి దేశ రాజకీయాలకు కొనసాగుతున్నాయన్నారు. భారతదేశంలో పేద ప్రజలు బ్రతకాలంటేనే భయపడే స్థాయికి పరిస్థితులు నెట్టి వేయబడ్డాయన్నారు.దేశం కోసం ప్రాణాలొడ్డిన అమరవీరుల త్యాగాలను ఉచ్చరించే వాళ్ళలో నిజాయితీపరులు ఎంతమంది ఉన్నారో ఆత్మపరీక్ష చేసుకోవాలన్నారు.నాటి యోధులు అమరులైతే నేటి పాలకులు సంపాదకులు అయ్యారన్నారు.సామాన్యుల హక్కులను శాసిస్తూ దానినే స్వాతంత్ర్య దినోత్సవంగా భావించాలంటూ దేశవ్యాప్తంగా ఒత్తిడి పెరిగిపోయే ఆస్కారాలు ఎక్కువగా కనిపిస్తున్నాయన్నారు.జాతీయ జెండాను ఎగరవేయడంలో అలసత్వాన్ని అపహాస్యాన్ని అపనమ్మకాన్ని ప్రదర్శిస్తున్న వ్యక్తులను శిక్షించాలన్నారు.జాతీయ జెండాను ఎగరవేయడం దేశ పౌరుల గౌరవంగా భావించాలన్నారు.త్రివర్ణ పతాకంలో భారత దేశ పొగరు  దాగి ఉందన్నారు.వాట్సాప్ గ్రూప్ లలో ఫేస్బుక్లలో ఇన్స్టాగ్రామ్ లో సోషల్ మీడియాలో ట్విట్టర్ అకౌంట్స్ లలో వాట్సాప్ స్టేటస్ లలో భారత దేశ స్వాతంత్ర్య దినోత్సవాన్ని గుర్తింపుగా పెట్టుకుంటూ దేశ ప్రజలు భారతదేశంపై వాళ్ల వ్యక్తిగత అభివాదాన్ని వ్యక్తపరుస్తూ దేశం పట్ల గౌరవాన్ని పెంపొందిస్తున్నారన్నారు.జాతీయతను గౌరవించాలి అనుకునే ప్రతి ఒక్కరు దేశంపై గౌరవం పెంచుకొని ప్రజలపై మమకారం పెంచుకొని ప్రజాసేవను ఆత్మగౌరవగా భావిస్తూ సాటి భారతీయుల పట్ల సాటి భారతీయ ప్రజల పట్ల గౌరవంగా మెదులుతూ స్వాతంత్ర్య దినోత్సవానికి వన్నెతెచ్చి పెట్టాలన్నారు.ప్రజల కోసం ప్రజల కొరకు ప్రజలు ఎన్నుకున్న ప్రజాస్వామ్య ప్రభుత్వాలు భారత రాజ్యాంగాన్ని ఆత్మ గౌరవంగా భావిస్తూ భారత స్వాతంత్ర దినోత్సవానికి గౌరవ ప్రదమైన కీర్తి ప్రతిష్టలు తెచ్చి పెట్టాలన్నారు.

## భారీ వర్షాల నేపథ్యంలో పట్టిష్ట చర్యలు తీసుకోవాలి

మొదటి పేజీ తరువాయి



పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ 2 రోజుల నుంచి భారీ నుంచి అతి భారీ వర్షాలు రాష్ట్రంలోనే కొన్ని ప్రాంతాలలో కురుస్తున్నాయని అన్నారు. వాతావరణ శాఖ సూచనల ప్రకారం వరదల సమయంలో నష్ట నివారణకు చర్యలు చేపట్టాలని అన్నారు. వరద పరిస్థితుల పై ముఖ్యమంత్రి ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారని, ప్రజలకు ఎక్కడ ఆస్తి నష్టం ప్రాణ నష్టం జర్గకుండా చర్యలు చేపట్టాలని అన్నారు. వరద సహాయక చర్యలు చేపట్టేందుకు రాష్ట్రవ్యాప్తంగా జిల్లాలకు ముందస్తుగా కోటి రూపాయలను ప్రభుత్వం విడుదల చేసిందని, అవసరమైతే మరిన్ని నిధులు కూడా విడుదల చేస్తామని అన్నారు. వరదల వల్ల నష్టపోయిన ప్రజలకు పరిహారం అందించేందుకు ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపాలని అన్నారు. వరద సహాయక చర్యల్లో పోలీసు యంత్రాంగం సహకారం పూర్తిస్థాయిలో తీసుకోవాలని అన్నారు. సిఎస్ కే.రామ కృష్ణా రావు మాట్లాడుతూ, వాతావరణ శాఖ సూచన ప్రకారం తూర్పు, దక్షిణ ప్రాంతాలలో రెడ్ అలర్ట్ జారీ చేసిందని అన్నారు. మిగిలిన ప్రాంతాలలో కూడా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపిందని అన్నారు. వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని, జిల్లాలో అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలో కలెక్టర్ వద్ద ఉన్న డిజాస్టర్ నిధులను పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని సీ.ఎస్ సూచించారు. వరద అంచనా వేస్తూ, లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని అన్నారు. రాష్ట్రంలో ఎక్కడ ప్రాణ నష్టం జరగకుండా అధికారులు పనిచేయాలని సి.ఎస్ ఆదేశాలు జారీ చేశారు. ఉధృతంగా ప్రవహించే వాగులు, చెరువుల సమీపంలో గల రోడ్లు, కల్వర్ట , వంతెనలను మూసి వేయాలని అన్నారు. పట్టణ ప్రాంతాలలో కొన్ని కాలనీ లలో ఇండ్లకు నీళ్లు వచ్చే అవకాశం ఉందని, అక్కడ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు తీసుకోవాలని, ప్రజల అవసరమైతేనే బయటకు రావాలని అన్నారు. రాష్ట్రంలో వర్షాలు పడుతున్న నేపథ్యంలో సాగు విస్తీర్ణం పెరుగుతుందని, రైతులకు అవసరమైన యూరియా నిల్వలు అందుబాటులో పెట్టాలని, ఎక్కడ ఎటువంటి లోటు పాట్లు ఉండకుండా చూసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటరెడ్డి, హనుమకొండ, పరకాల ఆర్డీవోలు రాథోడ్ రమేష్, కె నారాయణ, జిల్లా అధికారులు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కాశ్మీర్‌కు ప్రత్యేకహోదా పునరుద్ధరణ

**ప్రభుత్వం స్పందన కోసం ఎదురుచూపు**
**సుప్రీంలో విచారణ సందర్భంగా చీఫ్ జస్టిస్**

**న్యూఢిల్లీ,ఆగస్ట్14(జై భీమ్ న్యూస్):**

జమ్మూ కాశ్మీర్‌కు రాష్ట్ర హోదాను పునరుద్ధరించటంపై సుప్రీం కోర్టు స్పందించింది. దేశ అత్యున్నత న్యాయస్థానం ఏప్రిల్ నెలలో జరిగిన పహల్గామ్ ఉగ్రదాడిని ప్రస్తావించింది. ఉగ్రదాడిని, దాడి వల్ల ఏర్పడ్డ ప్రాంతీయ భద్రతా సమస్యలను విస్మరించలేమని తేల్చి చెప్పింది. గురువారం జమ్మూ కాశ్మీర్‌కు రాష్ట్ర హోదాను పునరుద్ధరించాలన్న పిటిషన్‌పై చీఫ్ జస్టిస్ బీఆర్ గవాయ్ నాయకత్వంలోని ధర్మాసనం విచారణ జరిపింది. జమ్మూకాశ్మీర్‌కు రాష్ట్ర హోదాపై కీలక వ్యాఖ్యలు చేసింది. పహల్గామ్ ఉగ్రదాడిని, దాడి కారణంగా జమ్మూకాశ్మీర్‌లో నెలకొన్న ప్రాంతీయ భద్రతా సమస్యల్ని విస్మరించలేము' అని ధర్మాసనం పేర్కొంది. జమ్మూ కాశ్మీర్‌కు రాష్ట్ర హోదాను పునరుద్ధరించాలంటూ దాఖలు అవుతున్న పిటిషన్లను కలిపి ఓ జాబితా చేయాలని విచారణ సందర్భంగా సీనియర్ న్యాయవాది గోపాల్ శంకరనారాయణ్ కోర్టును కోరారు. ఓ బెంచ్ ఏర్పాటు- చేసి, ఓ కచ్చితమైన సమయాన్ని నిర్ణయిస్తే బాగుంటుందని అన్నారు. దీనికి చీఫ్ జస్టిస్ సమాధానం ఇస్తూ 'ప్రభుత్వం నుంచి ముందు స్పందన రానివ్వండి' అని అన్నారు. కాగా, 2023 డిసెంబర్ నెలలో సుప్రీంకోర్టు జమ్మూకాశ్మీర్‌కు రాష్ట్ర హోదాపై విచారణ జరిపింది. అసెంబ్లీ ఎన్నికలు జరిగిన తర్వాత రాష్ట్ర హోదా పునరుద్ధరించాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. 2024 సెప్టెంబర్ నుంచి అక్టోబర్ మధ్యలో జమ్మూకాశ్మీర్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. కూటమి ప్రభుత్వం విజయం సాధించింది. 42 సీట్లకు గానూ కూటమి ప్రభుత్వం 27 సీట్లు గెలిచింది. ఒమర్ అబ్దుల్లా ముఖ్యమంత్రి అయ్యారు. అయితే, కొత్త ప్రభుత్వం ఏర్పా-టై సంవత్సరం అవుతున్నా రాష్ట్ర హోదా పునరుద్ధరించకపోవటంపై సుప్రీం కోర్టులో వరుసగా పిటిషన్‌లు దాఖలు అవుతున్నాయి.

## కాశ్మీర్ క్లౌడ్ బరస్ట్‌లో 46మృతదేహాలు లభ్యం

**167మందిని కాపాడిన సహాయక సిబ్బంది**
**వీరిలో 38మంది పరిస్థితి విషమంగా ఉన్నట్లు వెల్లడి**
**మరణాల సంఖ్య కూడా పెరిగే ప్రమాదం**

**శ్రీనగర్,ఆగస్ట్14(జై భీమ్ న్యూస్):**

జమ్మూకశ్మీర్ లోని చోసిటీలో గురువారం చోటుచేసుకున్న భారీ క్లౌడ్‌బరస్ట్ పెను విషాదం నింపింది. మృతుల సంఖ్య అంతకంతకూ పెరిగే అవకాశంఉందని భావిస్తున్నారు. ఒక్కసారిగా మెరుపు వరదలు రావడంతో జరిగిన విషాదంలో ఇప్పటివరకు 46 మృతదేహాలను వెలికితీసినట్లు అధికారులు వెల్లడించారు. శిథిలాల కింద మరికొంత మంది చిక్కుకొని ఉండటంతో.. మృతుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశం ఉన్నట్లు- సమాచారం. ఘటనా స్థలంలో పెద్ద ఎత్తున సహాయక చర్యలు చేపట్టి 167 మందిని కాపాడగా.. వీరిలో 38మంది పరిస్థితి విషమంగా ఉన్నట్లు- అధికారులు తెలిపారు. మృతుల్లో ఇద్దరు సీఐఎస్ఎఫ్ సిబ్బంది ఉన్నట్లు వెల్లడించారు. ఘటనా స్థలంలో ఎన్‌డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్, పోలీసులు, ఆర్మీ, స్థానిక వాలంటీర్లు ముమ్మరంగా సహాయక చర్యలు కొనసాగిస్తున్నాయి. కిశ్త్‌వాడ్ ప్రాంతంలోని చోసిటీలో ఆకస్మిక వరదలతో జమ్మూకశ్మీర్ అధికార యంత్రాంగం అప్రమత్తమైంది.ప్రజలు, యాత్రికులకు సహాయం అందించేందుకు కంట్రోల్ రూమ్, హెల్ప్ డెస్క్‌ను ఏర్పాటు- చేసింది. ఐదుగురు అధికారులను కంట్రోల్ రూమ్‌లో అందుబాటులో ఉంచింది. కిశ్త్‌వాడ్ జిల్లాలోని ప్రఖ్యాత మాచైల్ మాతా (చండీ)మందిరానికి వెళ్లే యాత్ర బేస్ పాయింట్ ఇదే. ఇక్కడే యాత్రికులు తమ వాహనాలు ఉంచి.. కాలి నడకన దర్శనానికి వెళ్తుంటారు. కిశ్త్‌వాడ్ ప్రాంతంలోని చోసిటీలో మెరుపు వరదలు చోటుచేసుకొన్నాయి. ఇది మాచైల్ మాత మందిర యాత్రకు బేస్ క్యాంప్. సహాయక కార్యక్రమాలు మొదలయ్యాయని సహాయ కమిషనర్ పంకజ్ శర్మ వెల్లడించారు. మరోవైపు కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ స్పందిస్తూ చోసిటీ-లో క్లౌడ్ బరస్ట్‌లో భారీగా ప్రాణనష్టం చోటు- చేసుకొనే ప్రమాదం ఉంది. అధికారులు తక్షణమే రంగంలోకి దిగారు. నష్టం అంచనా వేయడం.. వైద్య సౌకర్యాలు కూడా వేగంగా ఏర్పాటు- చేస్తున్నారు. నా ఆఫీస్‌కు నిరంతరం అప్‌డేట్లు- అందుతున్నాయి. అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తాం అని పేర్కొన్నారు. రెండు ఎన్డీఆర్ఎఫ్ బృందాలు ఇప్పటికే చోసిటీ-కి తరలి వెళ్లాయి. అదనపు ఎస్డీఆర్ఎఫ్ బృందాలు, హెలికాప్టర్లను సిద్ధం చేస్తున్నారు. మాచైల్ మాతా మందిరం సముద్ర మట్టానికి సుమారు 2,800 మీటర్ల ఎత్తులో ఉంది. జులై 25న ఈ యాత్ర మొదలైంది. జమ్మూ డివిజన్ నుంచి వేల సంఖ్యలో యాత్రికులు ఇక్కడకు వచ్చారు. సెప్టెంబర్ 5వ తేదీన ఈ యాత్ర ముగియనుంది. ఈ పెను విషాదం నేపథ్యంలో మాచైల్ యాత్రను నిలిపివేశారు. హిమాచల్ ప్రదేశ్‌లో కూడా భారీ వర్షాలు కొనసాగుతున్నాయి. అక్కడ బుధవారం క్లౌడ్‌బరస్ట్‌లు చోటు- చేసుకొన్నాయి. శిమ్లా, లాహోల్-స్పితి ప్రాంతాల్లో చాలా నిర్మాణాలు కొట్టుకుపోయాయి. దాదాపు జాతీయ రహదారులతో సహా 300 మార్గాలను మూసివేశారు. శిమ్లాలోని విద్యుత్తు సరఫరా కార్యాలయం కూడా దెబ్బతింది. ఇక కుల్లు జిల్లాలో క్లౌడ్ బరస్ట్ చోటు- చేసుకొందని కలెక్టర్ వెల్లడించారు.

## బిహార్‌లో 65లక్షల ఓటర్ల తొలగింపు

**జాబితా ఆన్‌లైన్‌లో పెట్టాలని సుప్రీంకోర్టు ఆదేశం**

**న్యూఢిల్లీ (జై భీమ్ న్యూస్)**

బిహార్‌లో ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ 65 లక్షలకు పైగా ఓటర్ల పేర్లు తొలగించిన అంశంపై సుప్రీంకోర్టు ఎన్నికల సంఘంపై అసంతృప్తి వ్యక్తం చేసింది.తొలగించిన ఓటర్ల పూర్తి జాబితాను ఆగస్టు 19 సాయంత్రం 5 గంటలలోపు జిల్లా వారీగా, బూత్ వారీగా అధికారిక వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాలని ఆదేశించింది. అదేవిధంగా, ఆ జాబితాను పంచాయతీ కార్యాలయాలు, బ్లాక్ డెవలప్‌మెంట్ కార్యాలయాలు, బూత్ నోటీసు బోర్డులపై ప్రదర్శించాలి. జాబితా సాఫ్ట్ కాపీలు సేకరించి ప్రాంతీయ %ఒ% ఆంగ్ల పత్రికలు, రేడియో,టీవీ, సోషల్ మీడియా ద్వారా విస్తృత ప్రచారం చేయాలి. బాధితులు తమ ఆధార్ కాపీతో అభ్యంతరాలు తెలుపుకునే అవకాశం ఉండాలని, అలాగే వెబ్‌సైట్‌లో ఏపిక్ నంబర్ ద్వారా శోధించే సౌకర్యం కల్పించాలని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. సాధ్యంకాకపోతే,కారణాలను స్పష్టంగా సైట్‌లో చూపించాలి. ఈ కేసు తదుపరి విచారణను ఆగస్టు 22కి వాయిదా వేసింది.

## "ప్రైడ్ ఆఫ్ హైదరాబాద్" అవార్డ్స్ సీజన్ 2025లో డాక్టర్ బరిగెల శివకు దివ్యాగురాలు కొప్పుల వసుందర స్ఫూర్తిదాయక సాన్నిహిత్యం





**హైదరాబాద్(జై భీమ్ న్యూస్)**

"ప్రైడ్ ఆఫ్ హైదరాబాద్" అవార్డ్స్ సీజన్ 2025 సందర్భంగా,దివ్యాగురాలు కొప్పుల వసుందర ప్రత్యేక ఆహ్వానం మేరకు టీ-హబ్ హైదరాబాద్‌లో డాక్టర్ బరిగెల శివను ఆత్మీయంగా కలుసుకున్నారు. ఈ సందర్భంలో సమాజ నిర్మాణం, మార్పు,స్ఫూర్తి వంటి అనేక అంశాలపై ఇద్దరూ ఆలోచనలను పంచుకున్నారు. వారి దివ్యదృష్టి,సమాజానికి చేసిన సేవ డాక్టర్ బరిగెల శివకు మరింత ప్రేరణగా నిలిచిందని ఆయన పేర్కొన్నారు. గౌరవ సూచకంగా డాక్టర్ శివ వెంటనే స్పందించి, కొప్పుల వసుందర గారిని చిరు సన్మానం చేశారు. "గౌరవం అనేది కేవలం గుర్తింపు మాత్రమే కాదు%ౌ% అది మార్పు కోసం వెలిగే దీపం" అని డాక్టర్ బరిగెల శివ ఈ సందర్భంలో వ్యాఖ్యానించారు.ఈ కార్యక్రమంలో ఆరూరి రమేష్, వేరేశం, సుదీర్, శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాలొగొన్నారు.

## ప్రజా సేవను మరిచిన రాజకీయ నాయకులు

**వాగ్దానాలు గాల్లో కలిసిన పాలన**
**డాక్టర్, బరిగెల శివ**

**హైదరాబాద్ (జై భీమ్ న్యూస్)**

ఎన్నికల సమయంలో ప్రజలకు అభి వృద్ధి,సంక్షేమం, ఉద్యోగాలు, పారదర్శక పాలన వాగ్దానం చేసే రాజకీయ నాయ కులు, అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీలను మరిచిపోతున్నారని ప్రజలలో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది. అధి కార కుర్చీ కోసం పార్టీల మధ్య ఆరోప ణలు, ప్రతిఆరోపణలు పెరిగిపోతు న్నాయి. స్థానిక సమస్యలు, మౌలిక వసతుల లోపాలు, ప్రజా అవసరాల పరి ష్కారం వంటి అంశాలు పక్కన పడుతు న్నాయి. అవినీతి ఆరోపణలు, వ్యక్తిగత ప్రయోజనాల కోసం అధికార దుర్వి నియోగం, పాలనలో పారదర్శకత లేకపోవడం ు ఇవన్నీ ప్రజల్లో రాజకీయ వ్యవస్థపై నమ్మకాన్ని దెబ్బతీస్తున్నాయి. నిపుణుల మాటల్లో, "నాయకత్వం ప్రజా సేవకు అంకితం కావాలిబీ అధికార స్వార్థానికి కాదు" అని స్పష్టంగా చెబుతున్నారు.



డాక్టర్ బరిగెల శివ
జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్

# సంపాదకీయం

## ఆత్మవిమర్శ చేసుకునే సమయమిది !

భారతదేశం 79వ స్వాతంత్ర్య దినోత్సవం జరుపుకుంటున్న వేళ..పాలకులు, ప్రభుత్వసంస్థలు ఆత్మవిమర్శచేసుకుని ముందుకు సాగాల్సి ఉంది. మనం నిజాయితీగా పాలన చేస్తున్నామా అని కేంద్ర, రాష్ట్ర పాలకులు ఆలోచన చేయాలి. ఇన్నేళ్లయినా ఇంకా దరిద్రం తొలగిపోలేదు. ఇన్నేళ్లయినా ఇంకా పేదలు పేదలుగా ఉండి పోతున్నారు. పెద్దలు మరింత పెద్దలుగా మారుతున్నారు. ఆస్తులు, అంతస్తులు, డబ్బులు కొద్ది మంది వద్దే పరిమితం అవుతున్నాయి. ఇలా ఎందుకు జరుగుతుందో ఆలోచన చేయాలి. పేదల ఆకలి తీర్చే పేరుతో దుబారాలు చేస్తున్నారు. రాజకీయ నేతలు తమ విలాసాలకు ప్రజాధానం వృధా చేస్తున్నారు. పెన్షన్లు పంచడానికి విమానాలు, ప్రత్యేక హెలికాప్టర్లు ఎక్కి ఊరేగుతున్నారు. 43 ఏళ్ల క్రితం కిలో రెండు రూపాయల బియ్యం ఇస్తే... ఇప్పుడు దాని ధర రూపాయికి పడిపోయింది. ఇలా అన్ని సరుకుల ధరలు పడిపోయాయా అంటే లేదు. పేదలు ఇంకా ఉన్నారంటే పాలకుల అసమర్థతగానే చెప్పుకోవాలి. సామాజిక సంక్షేమ పథకాల దుర్వినియోగం వంటి ఆరోపణలతో ఇటీవల ప్రజాస్వామ్య సమగ్రతపై నీలినీడలు కమ్మేశాయి. పాలన సక్రమంగా సాగడం లేదనడానికి ఈ పథకం ఒక్కటి చాలు. ఇకపోతే 79 ఏళ్ల తరవాత కూడా స్వేచ్ఛగా ఓటేయలేకపోతున్నాం. మనం ఓటేయడానికి వెళ్లే సరికి ఆ ఓటు ఎవరో ఒకరు వేసి పోతున్నారు. ఇదంతా కేవలం ఎన్నికల సంఘం అనుసరిస్తున్న లోపభూయిష్ట విధానంగానే చూడాలి. ఎందుకంటే పక్కాగా ఓటరు కార్డు నేటికీ అమల్లోకి రాలేదు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఓటేయాలన్న ఆంక్షలు లేవు. ఈ రెండు అమలయితే ప్రజాస్వామ్యం మరింత బలపడుతుంది. ఒకటి పక్కాగా ఓటరుకార్డు ఉండాలి. ప్రతి ఒక్కరూ విధిగా ఓటేయాలి. ఈ రెండు అంశాలపై ఎన్నికల సంఘం దృష్టి పెట్టాలి. ఆధార్, పాన్ కార్డు తరహాలో ఓటుకు పక్కా పర్మినెంట్ నంబరు ఉంటే ఇక దొంగ ఓట్ల ప్రసక్తి రాదు. 79వ స్వాతంత్ర్య దినోత్సవంజరుపుకుంటున్న వేళ ఎన్నికల సంఘం ఈ రెండు అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలి. పాలకులు తామే నిరంతరంగా అధికారంలో ఉండేందుకు నానాగడ్డీ కరుస్తున్నారు. అదే ఇప్పుడు దొంగ ఓట్లు, బూతుల క్యాప్చర్ వంటి సమస్యలకు దారితీస్తోంది. దీనిని నివారించగలగాలి. దేశంలో ఓటరు జాబితాల తయారీ, సవరణ కసరత్తును చేపట్టే అధికారం ఎన్నికల సంఘాని ఉంది. ఇది నిరంతర ప్రక్రియ కూడా. ఓటరు జాబితాను ఏటా సవరించడంలో తప్పు లేదు. అయితే పర్మినెంట్ ఓటరు కార్డు ద్వారా చనిపోయిన వారి పేర్లు తొలగించేందుకుమాత్రమే సవరణ జరగాలి. 18 ఏళ్లు నిండిన వారు విధిగా ఓటరుగా నమోదు చేయించే ప్రక్రియ రావాలి. అంతే తప్ప ఓటరు జాబితా సవరణను పెద్ద తతంగంగా చేయరాదు. పర్మినెంట్ ఓటర్ కార్డు వస్తే..నిరంతరంగా మార్పులు చేర్పులు చేయాల్సిన అసరం రాకపోవచ్చు. ప్రపంచం లోనే అతిపెద్ద ప్రజాస్వామ్యదేశంగా భారతదేశం ఖ్యాతిని పొందింది. లక్షలాది మంది స్వేచ్ఛగా, నిష్పాక్షి కమైన ఎన్నికల ద్వారా సమర్థులైన నాయకులను ఎన్నుకునే అవకాశం మనదేశంలోనే ఉంది. శక్తివంతమైన ఎన్నికల పక్రియకు చాలా కాలంగా ప్రశంసలు పొందింది. అయితే, ఓటర్ల జాబితాలో అవకతవకలు, జెర్రీ మాండరింగ్ ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల ట్యాంపరింగ్ వంటి ఆరోపణలు తరచూ వస్తున్నాయి. ఇవన్నీ తప్పకుండా సమీక్షించాల్సిన అసవరం ఉంది. భారత ప్రజాస్వామ్యంపై వాటి ప్రభావం, ఎన్నికల పక్రియలో ప్రజల విశ్వాసాన్ని పునరుద్ధరించేందుకు తక్షణ సంస్కరణలను పరిశీలించాల్సిందే. ఇటీవల బీహార్‌లో ఓటర్ల సవరణ సందర్భంగా పెద్ద ఎత్తున ఓటర్ల జాబితా తారుమారు జరిగాయనే ఆరోపణలు వచ్చాయి. దీనిపై ప్రతిపక్షాలు ఆందోళనకు దిగాయి. నకిలీ ఓటర్లు లేదా చెల్లని చిరునామా గల ఓటర్లు, ఒకే అడ్రస్‌లో నమోదు చేసుకున్న బల్క్ ఓటర్లు, గుర్తించలేని ఫోటోలు ఉన్న ఓటర్లు, నకిలీలు, మొదటిసారి ఓటర్లను నమోదు చేసే ఫారం 6 దుర్వినియోగం వంటివాటిపై ఇసి నిష్పక్షపాతంగా విచారణ చేయాలి. ఇవన్నీ చక్కబెట్టుకుం టూనే.. స్వేచ్ఛగా, నిష్పాక్షికంగా ఎన్నికలు నిర్వహించాల్సిన బాధ్యత భారత ఎన్నికల కమిషన్ పైన ఉంది. అయితే తరచూ వస్తున్న ఇలాంటి ఆరోపణలపై స్పందించకపోవడంతో తీవ్రవిమర్శలు ఎదుర్కొంటోంది. ఇది ఎన్నికల కమిషన్ నిష్పాక్షికత, పారదర్శకత పట్ల అనుమానాలను లేవనెత్తుతోంది. స్పష్టంగా చదువ గలిగే ఓటర్ల జాబితాను అందించేందుకు నిరాకరించడం మరిన్ని అనుమానాలను రేకెత్తిస్తోంది. ఒక పార్టీకి అనుకూలంగా నియోజకవర్గ హద్దులను తారుమారు చేసే పద్ధతిపైనా ఇసి దృష్టి సారించాలి. తమకు అనుకూలమైన ఫలితాలు రాబట్టేందుకు నియోజకవర్గాల రూపురేఖలు మార్చేందుకు ఆయా రాష్ట్రాల్లో ఉన్న పాలకులు వ్యూహాత్మకంగా కొత్త ఓటర్లను చేర్చడమో, తొలగించడమో చేస్తున్నట్లు తరచూ ఆరోపణలు వస్తున్నాయి. ఓటర్ల జనాభాలో చిన్నమార్పు ఫలితాలను నిర్ణయించే అవకాశం ఉంటుంది. డీలిమిషన్ పక్రియలో పారదర్శకత లేకపోవడం, ఈ సమస్య పరిష్కారానికి ఇసి విముఖత చూపించడం వల్ల, అధికార పార్టీ ఎన్నికల సరిహద్దులు తనకు అనుకూలంగా మార్చి, పాలనా పక్రియపై తన ప్రభావం చూపుతోందనే ఆరోపణలు వస్తున్నాయి. భారత ఎన్నికలలో ఇవిఎం ట్యాంపరింగ్ ఆరోపణలు ఎంతో కాలంగా వివాదా స్పదంగా మారాయి. ఈ మధ్య ఓటర్ల జాబితా తారుమారు కీలక అంశం అయింది. అయితే ఇవిఎంల ట్యాంపరింగ్‌కు కచ్చితమైన ఆధారాలు లేవు. ఓట్ల లెక్కింపులో పారదర్శకతను నిర్ధారించే వివి పాట్‌లను విస్తృతంగా ఉపయోగించాలన్న ప్రతిపక్షాల డిమాండ్‌ను ఎన్నికల కమిషన్ పట్టించుకోకపోవడం ఎన్నికల వ్యవస్థపై నమ్మకాన్ని క్షీణింపజేస్తోంది. అలాగే ఓటర్లను ఆకట్టుకునేందుకు ప్రభుత్వం సంక్షేమ పథకాలను దుర్వినియోగం చేస్తున్నదనే ఆరోపణలు ఉన్నాయి. ప్రత్యక్ష నగదు బదిలీ, సబ్సిడీతో ఆహారం, ఇళ్ల నిర్మాణ పథకాలు, సంక్షేమ కార్యక్రమాలను ఓటర్లను, ముఖ్యంగా గ్రామీణ, ఆర్థికంగా వెనుకబడిన ప్రాంతాలను ఆకట్టుకునే సాధనాలుగా మారాయి. ఇలాంటి ఉచిత పథకాలపైనా ఇసి దృష్టి సారించాలి. ఈ పథకాలు పేదల స్థితిగతులను మెరుగుపరచేందుకే అని చెబుతున్నా అధికార,ప్రతిపక్షపార్టీలు మాత్రం వ్యూహాత్మకంగా ఎన్నికలే లక్ష్యంగా ప్రకటనలు చేస్తున్నాయి. ఓటర్ల జాబితా తారుమారు, జెర్రీ మాండరింగ్, ఇవిఎంలపై అనుమానాలు, సంక్షేమ పథకాల దుర్వినియోగాల ప్రభావం భారత ప్రజాస్వామ్య పక్రియ చట్టబద్ధతకు తీవ్ర ముప్పును కలిగిస్తున్నాయి. ఎన్నికల కమిషన్ నిష్పాక్షికంగా వ్యవహరించలేకపోతే ప్రజాస్వామ్యం లేదనే చెప్పాలి. ఎన్నికల వ్యవస్థ పక్షపాత ధోరణితో ఉందన్న ఆరోపణలకు ఇసి జవాబుదారీగా ఉండాలి. సమస్యలపై ఆరోపణలు రాగానే నిజాయితీగా నిలబడాలి. విమర్శలకు జవాబు ఇవ్వాలి. అప్పుడే మన ప్రజాస్వామ్యం బలపడుతుంది. భారతదేశ ప్రజాస్వామ్య పరిరక్షణకు తక్షణ సంస్కరణలు అవసరం అన్న విషయం గుర్తిస్తేనే మనం మరింత బలంగా మనుగడ సాధించగలం.

## క్లౌడ్ బరస్ట్ ప్రమాదంతో ఎట్‌హోమ్ రద్దు

**శ్రీనగర్,ఆగస్ట్14(జై భీమ్ న్యూస్) :**

కిశ్త్‌వాడ్‌లో క్లౌడ్ బరస్ట్ వల్ల చోటు-చేసుకున్న విషాదంతో జమ్మూకశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లా కీలక నిర్ణయం తీసుకున్నారు. శుక్రవారం సాయంత్రం జరగాల్సిన 'ఎట్ హోం' టీ- పార్టీని రద్దు చేసుకున్నట్లు తెలిపారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలను సైతం నిలిపివేయాలని నిర్ణయించినట్లు- తెలిపారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్' వేదికగా పోస్టు పెట్టారు. ప్రసంగం, మార్చ్ ఫాస్ట్ వంటి అధికారిక కార్యక్రమాలు మాత్రమే జరుగుతాయని తెలిపారు. శ్రీనగర్‌లోని బక్షి స్టేడియంలో జరిగే మార్చ్‌ఫాస్ట్‌లో ఒమర్ అబ్దుల్లా గౌరవ వందనం స్వీకరించనున్నారు. ఈ ఘటనపై కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో మాట్లాడినట్లు- సీఎం ఒమర్ అబ్దుల్లా తెలిపారు. ప్రస్తుతం నెలకొన్న తాజా పరిస్థితులను ఆయనకు వివరించానన్నారు. ఈ ఘటనకు సంబంధించిన కచ్చితమైన సమాచారం ఇప్పుడిప్పుడే అందుతోందన్నారు. తాజా పరిస్థితులు, సహాయక చర్యలపై ఎప్పటికప్పుడు సమాచారాన్ని ప్రజలతో షేర్ చేసుకుంటామన్నారు. కిశ్త్‌వాడ్‌లో క్లౌడ్ బరస్ట్ కారణంగా చోటుచేసుకున్న మెరుపు వరదలు పెను విషాదం రేపాయి. ఈ ఘటనలో 46 మృతదేహాలను వెలికి తీసినట్లు- అధికారులు వెల్లడించారు. శిథిలాల కింద ఇంకా అనేకమంది చిక్కుకొని ఉండొచ్చని భావిస్తున్నట్లు తెలిపారు.

# ఓట్ చోరీ పదంతో ప్రజలను అవమానించొద్దు

### ఆధారాలు ఉంటే అఫిడవిట్ ద్వారా తెలియ చేయాలి

### రాహుల్ విమర్శలకు ఇసి మరోమారు ఘాటు జవాబు

**న్యూఢిల్లీ,ఆగస్ట్14(జై భీమ్ న్యూస్):**

దేశంలో అనేక చోట్ల ఓటర్ల జాబితాలో అవకతవకలు జరిగాయంటూ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సహా విపక్ష పార్టీలు చేస్తున్న ప్రచారంపై కేంద్ర ఎన్నికల సంఘం మరోసారి తీవ్రంగా స్పందించింది. ఈ క్రమంలో 'ఓటు- చోరీ' అనే పదాన్ని పదే పదే వినియోగించడాన్ని తప్పుపట్టిన ఈసీ.. తప్పుడు కథనాలకు కారణమయ్యే 'అసభ్యకర పదాలు' ప్రచారం చేసే బదులు ఆధారాలు చూపించాలని పేర్కొంది. ఒక వ్యక్తి-ఒకే ఓటుకు సంబంధించిన నిబంధన తొలి ఎన్నికలు జరిగిన 1951-52 నాటి నుంచి అమల్లో ఉంది. ఏ ఎన్నికల్లోనైనా ఎవరైనా రెండుసార్లు ఓటు వేసినట్లు ఆధారాలు ఉంటే లిఖితపూర్వక అఫిడవిట్ ఎన్నికల సంఘానికి ఇవ్వండి. ఎటువంటి ఆధారాలు లేకుండా దేశంలోని ఓటర్లందర్నీ 'చోర్'గా పిలవడం సరికాదని ఎన్నికల సంఘం పేర్కొంది. ఇటువంటి చెడు పదబంధాలు ప్రచారం చేయడం కోట్లాది మంది ఓటర్లు, లక్షలాది మంది ఎన్నికల సిబ్బందిపై దాడిగా ఇసి అభివర్ణించింది. ఓటర్ల జాబితాలో అవకతవకలు జరిగాయని ఆరోపిస్తున్న కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ.. కర్ణాటకలోని ఒక్క మహాదేవపుర నియోజకవర్గంలోనే లక్ష ఓట్లు- చోరీకి గురయ్యాయని ఇటీవల ఆరోపించారు. బెంగళూరు సెంట్రల్ లోక్‌సభ పరిధిలో ఉన్న ఈ అసెంబ్లీ స్థానంలో ఓడిపోవడం వల్లే కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి అక్కడ ఓటమి పాలయ్యారని అన్నారు. వీటిపై స్పందించిన ఎన్నికల సంఘం.. ఆరోపణలకు లిఖితపూర్వంగా డిక్లరేషన్ ఇవ్వాలని కోరిన విషయం తెలిసిందే. అయినప్పటికీ ఓటరు జాబితాల్లో తప్పిదాలకు సంబంధించి వివిధ అంశాలను లేవనెత్తుతూ ఎన్నికల సంఘం పనితీరుపై కాంగ్రెస్ నేత విమర్శలు గుప్పిస్తూనే ఉన్నారు. రాహుల్ ఆరోపణలను బిజెపి కూడా ఎప్పటికప్పుడు తిప్పికొడుతోంది. తాజాగా సోనియా పౌరసత్వానికి ముందే ఓటరు జాబితాలో పేరు చోటు చేసుకోవడాన్ని బిజెపి బయటపెట్టింది. ఓటమి పాలైన ప్రతిపక్షం నిరాశ నిస్పృహ్వలతో చేసే విమర్శలుగా బిజెపి ఈ ఆరోపణలను కొట్టిపారేసింది. ప్రజల తీర్పును కాంగ్రెస్ అవమానిస్తోందని రవిశంకర్ ప్రసాద్, దేవేంద్ర ఫడ్నవీస్ వంటి వారు ఆరోపించారు. అయినా బహుళ ప్రతిపక్ష పార్టీలు, పౌరసమాజం, స్వతంత్ర దర్యాప్తు సంస్థలనుంచి ఆందోళనలు పెరుగుతూనే ఉన్నాయి. మొదట ఇసిఐ యంత్రాలతో చదువగలిగే ఓటర్ల జాబితాలను విడుదల చేయాలి. స్వతంత్ర పరిశీలనకు సిసిటివి ఫుటేజీలను భద్రపరచడం, పారదర్శకతకు ప్రాధాన్యం ఇవ్వడం, ఓటర్ల నమ్మకాన్ని పెంచేందుకు ట్యాంపర్ ప్రూఫ్ రికార్డులను అందించడం వంటి డిమాండ్లను ప్రతిపక్షాలు చేస్తున్నాయి. తటస్థ ఏజెన్సీల ద్వారా ఓటర్ల జాబితా థర్డ్ పార్టీ ఆడిట్‌లో లోపాలు గుర్తించి సరిదిద్దాలని కూడా అంటోంది. 1951 నాటి ప్రజాప్రాతినిధ్యం చట్టానికి చట్టపరమైన సంస్కరణలు కావాలని కోరుతోంది. ఎన్నికల మోసానికి కఠిన శిక్షలు విధించాలి.

# సీజనల్ వ్యాధులపై సమీక్ష







### వరంగల్ జిల్లాలో సీజనల్ వ్యాధులు నియంత్రణలో ఉన్నాయి డా. వాసం వెంకటేశ్వర్ రెడ్డి,ఐ.ఏ.ఎస్

**జై భీమ్ న్యూస్ వరంగల్**

వైద్య ఆరోగ్యశాఖ వ్యాధులను నియంత్రించడంలో ముందు వరుసలో ఉన్నారు. వరంగల్ జిల్లాను ఆరోగ్య జిల్లాగా మార్వాలి ఎంజీఎం హాస్పిటల్ ప్రజలకు ప్రాణదాత. వైద్య సిబ్బంది క్షేత్రస్థాయిలో మెడికల్ క్యాంపులను నిర్వహించాలి. వరంగల్ కలెక్టరేట్ సమావేశపు మందిరములో కలెక్టర్ మరియు జిల్లా మేజిస్ట్రేట్ వరంగల్ గారి అధ్యక్షతన నేడు సీజనల్ వ్యాధుల నియంత్రణపై సమీక్ష సమావేశము నిర్వహించడం జరిగినది. ఈ సమావేశానికి తెలంగాణా ముఖ్య మంత్రి వర్యుల ఆదేశాల మేరకు సీజనల్ వ్యాధుల నియంత్రణ,పర్యవేక్షణ ప్రత్యేక అధికారి గా నియమాకం అయిన (ఉమ్మడి వరంగల్ జిల్లాలకు ) లితెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ, ప్రాజెక్ట్ డైరెక్టర్ డా.వాసం వెంకటేశ్వర్ రెడ్డి ఐఏఎస్.గారు సమావేశమును సమీక్ష చేస్తూ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సాంబశివరావు తెలిపిన వివరాల ప్రకారం జిల్లాలో అంటువ్యాధుల రిపోర్ట్ మలేరియా 7 కేసులు, డెంగ్యూ 54 కేసులు మాత్రమే నమోదు అయినయి. అన్ని కూడా నియంత్రణలోనే ఉన్నాయని తెలిపినారు. డి.పి.ఓ వరంగల్, మున్సిపాలిటీ వరంగల్, వర్ధన్నపేట నర్సంపేట ఎం.జీ.ఎం సి.కే.ఎం సూపర్డెంట్లు వారి వారి నివేదికలు తెలిపిన అనంతరం ఈ విధముగా మాట్లాడినారు. డా.వాసం వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ వరంగల్ జిల్లాలో ఎంజీఎం హాస్పిటల్ ప్రజలకు ఒక ప్రాణదాత లాగా పనిచేస్తుందని అందులో పని చేస్తున్న డాక్టర్లు సిబ్బంది అందరు కూడా నిరంతర సేవలు అందిస్తూ ప్రజలకు ప్రాణరక్షణ కల్పిస్తున్నారు. అదే విధంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది కూడా సీజనల్ వ్యాధులపై అవగాహన కలిగిస్తూ వ్యాధులను కంట్రోల్ చేస్తున్నారు. ఈ విధంగా చేయడం వలన వరంగల్ జిల్లా ఆరోగ్య జిల్లాగా చూడాలన్నది తన అభిప్రాయం అని తెలిపినారు. అంటు వ్యాధులు తగ్గుముఖములో ఉన్నా గాని ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులలో వరంగల్ జిల్లా ఎక్కువ ముందు వరుసలో ఉంది. దానికి గల కారణాలను అన్వేషించి ప్రతి ఒక్కరికి ఎయిడ్స్ పై పరీక్షలు చికిత్సలు అందించవలసిన అవసరం ఉంది అని సూచించారు. ప్రత్యేక సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తం గా ఉండటమే కాకుండా ప్రజలు అవగాహన కలిగి ఉండాలని ,నీరు, పరిసరాలు శుభ్రంగా ఉంటే ప్రజలు సీజనల్ వ్యాధుల బారిన పడకుండా ఎక్కువ శాతం అరికట్టవచ్చని..బహిరంగ ప్రదేశాల్లో చెత్త, చెదారం లాంటిది ఉన్నట్లైతే వెంటనే చర్యలు తీసుకోవాలని, క్రమం తప్పకుండా శానిటేషన్ చేయాలని , ప్రతీ శుక్రవారం డ్రై డే పాటించాలని అధికారులకు సూచించారు. వైద్య, మున్సిపల్, పంచాయతీ శాఖ తదితర శాఖల అధికారులు సమన్వయము గా ఉండాలన్నారు. ప్రజలందరికి వ్యక్తిగత శుభ్రత పైన ,పరిసరాల పరిశుభ్రత పైనఅవగాహన కల్పించి డెంగీ, మలేరియా బారిన పడకుండా చూడాలన్నారు. వైద్యులు అందుబాటులో ఉండాలని... మందుల నిల్వలు సరిపడా పెట్టుకోవాలని.. స్కూల్లలో,సంక్షేమ హాస్టళ్ళలోని విద్యార్థులకు ఫీవర్ సర్వే చేసి అవసరమైన వారికి టెస్టులు చేయాలని అన్నారు. పారిశుద్యం విషయంలో అధికారులు క్షేత్రస్థాయిలో ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలన్నారు ఎక్కడ నీరు నిల్వ ఉండకుండా చూడాలని.,దోమల వ్యాప్తి ని అరికట్టాలన్నారు. సీజనల్ మెడికల్ క్యాంపులు నిర్వహించాలని, ర్యాపిడ్ టెస్టులు నిర్వహించాలని అన్నారు. పట్టణ ప్రాంతాలలో నీరు నిల్వ ప్రాంతాలలో, ఖాళీ ప్లాట్లలో నీరు నిలువ ఉండకుండా చూడాలన్నారు. అన్ని మెడికల్ ఇన్స్టిట్యూట్లో అన్ని అవసరమైన మందులు అందుబాటులో ఉన్నందుకు సంతృప్తి వ్యక్తం చేసినారు. అదేవిధముగా వరంగల్ జిల్లా లో ప్రత్యేక ముగా జరుగుతున్న "కిషోర రక్ష " కార్యక్రమమును అభినందిచారు. డి. ఎం.హెచ్.ఓ డాక్టర్ సాంబశివరావు గారు మాట్లాడుతూ సీజనల్ వ్యాధులను అరికట్టెందుకు క్షేత్ర స్థాయిలో జిల్లా కలెక్టర్ వరంగల్ గారి ఆదేశాలతో స్పెషల్ ఆఫీసర్స్ తో పర్యవేక్షణచేపిస్తున్నారని,మున్సిపల్, పంచాయతీ , వైద్య ఆరోగ్య శాఖల అధికారులతో ఎప్పటికప్పుడు సమీక్ష సమావేశం చేయడమే కాకుండా నిరంతరం సీజనల్ వ్యాధులు ప్రబలకుండ క్షేత్ర స్థాయి సందర్శనలు చేసేలా తగు జిల్లా కలెక్టర్ గారు ఆదేశాలు జారీ చేశారని, ఆకస్మిక సందర్శనలు చేయడం కూడా జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ బి. సాంబశివరావు, జిల్లా పరిషత్ సీ.ఈ.వో రాంరెడ్డి, డి.పి.ఓ, డిప్యూటీ డైరెక్టర్ నాగార్జున, ప్రభుత్వ ఆసుపత్రుల సూపరింటెండెంట్ డాక్టర్ కిషోర్, డాక్టర్ మురళి, డాక్టర్ రామ్మూర్తి డాక్టర్ నరసింహ స్వామి, డాక్టర్ కిషన్, డాక్టర్ మోహన్ దాస్ డిప్యూటీ డి.ఎం.హెచ్వో.లు డాక్టర్ ప్రకాష్, డాక్టర్ కొమురయ్య డా. అశ్విన్ ఆర్.ఎం.ఓ, వైద్యాధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వరంగల్ వారిచే జారీ చేయనైనది.

# వరంగల్ డిఈఓ జ్ఞానేశ్వర్ దిష్టిబొమ్మ దగ్ధం

### తెలంగాణ స్టూడెంట్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు కన్నం సునిల్

**వరంగల్ జిల్లా జై భీమ్ న్యూస్**



వరంగల్ డీఈఓ జ్ఞానేశ్వర్, ఎస్టీ సామాజిక వర్గానికి చెందిన ఒక గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడిని ఎంఈఓల సమావేశంలో దూషించడంపై, తెలంగాణ స్టూడెంట్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు కన్నం సునిల్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే డిఈఓ పై ఎస్సీ, ఎస్టీ, అట్రాసిటీ కేసు నమోదు చేయాలాన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. నోటి దురుసు ప్రవర్తనతో, ఎవ్వరిని లెక్క చేయకుండా, ఏఎంఓ, సుజన్ తేజ్ ను దుర్భాషలాడిన వరంగల్ డీఈఓ (అ)జ్ఞానేశ్వర్ ను వెంటనే సర్వీస్ నుంచి తొలగించాలని ఆయన డిమాండ్ చేశారు. ఖబర్దార్ డిఈఓ జ్ఞానేశ్వర్..! దళిత, గిరిజన ఉపాధ్యాయులను, మరియు మహిళలను అవమానపరిచిన, రిజర్వేషన్ పేరుతో వేధించిన ఊరుకునే ప్రసక్తే లేదు, అవసరమైతే భౌతిక దాడులకు వెనుకాడమన్నారు. జ్ఞానేశ్వర్ తన అధికారిక కార్యాలయాన్ని పక్కన పెట్టి, ఇంటినే ఆఫీసుగా మార్చుకుని అధికారిక పనులు, ఉపాధ్యాయులకు సంబంధించినటువంటి ఫైల్స్, పరిష్కరిస్తూ అవినీతికి పాల్పడుతున్నారు.డిగ్రీ బి. కామ్ క్యాడిడేట్,డీఎస్సీ పోటీ పరీక్షలు రాయకుండా, కారుణ్య నియామకంలో ఉద్యోగం పొందిన ఎడి పోస్ట్ గా విధులకు వరంగల్ జిల్లాకు వచ్చారు.డీఈవో (అ)జ్ఞానేశ్వర్ కు అర్హత లేని అసమర్థత ఉన్న వ్యక్తి ఉపాధ్యాయుడి విలువలు ఏమి తెలుస్తుందని ప్రశ్నించారు. నోటి దురుసుతనంతో అందరితో అమర్యాదకరంగా ప్రవర్తిస్తున్న డీఈఓ పై, ఉన్నతాధికారులు, కలెక్టర్ డిఎస్సీ కమిషనర్ గౌ నవీన్ నికోలస్(ఐఏఎస్)లు వెంటనే చర్యలు చేపట్టి పదవి నుండి తొలగించాలని ఆయన డిమాండ్ చేశారు. తొలగించిన పక్షంలో పెద్ద ఎత్తున విద్యార్థులతో డిఈఓ ఆఫీస్ కలెక్టర్ ఆఫీస్ ముట్టడిస్తాం. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా అధ్యక్షులు రామంచ శ్రీను, సిటీ ప్రెసిడెంట్ నాగారం మని తేజ, బన్నీ, రోహిత్, అనిల్, రాకేష్, శ్రీశాంత్, మణికంఠ, సందీప్, వంశీ, భరత్, జగపతి తదితరులు పాల్గొన్నారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem

# విద్యారంగ సమస్యలపై ఉద్యమించాలి

**ఏ.ఐ.ఎఫ్.డి.ఎస్ లో భారీగా చేరికలు**

**ఏ.ఐ.ఎఫ్.డి. ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం నాగార్జున**

హైద్రాబాద్ జై భీమ్ న్యూస్

అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య( ఏ.ఐ.ఎఫ్.డి.ఎస్) నిజామాబాద్ జిల్లా బోధన్ డివిజన్ ముఖ్య కార్యకర్తల సమావేశం జిల్లా కన్వీనర్ ఎండి మోసిన్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. బోధన్ డివిజన్ పరిధిలో ఉన్నటువంటి వివిధ విద్యార్థి సంఘాల నుండి ఏ.ఐ.ఎఫ్. డి. ఎస్ లో భారీగా చేరడం జరిగింది. వారికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం నాగార్జున, రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్ మాస్ సావిత్రి, రాష్ట్ర సహాయ కార్యదర్శి మాలోతు జబ్బర్ నాయక్ కండువాలు కప్పి సంఘం లోకి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఏ.ఐ.ఎఫ్.డి.ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం నాగార్జున మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగాన్ని విస్మరిస్తుందని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విద్యాసంస్థల ప్రారంభమై రెండు నెలలు గడుస్తున్న కనీస మౌలిక సదుపాయాలు కరువయ్యాయని, సమస్యల వలయంలో ప్రభుత్వ విద్యా సంస్థ లు కొట్టుమిట్టాడుతున్నాయని వారు అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారూ. వర్షాలు పడి ఇప్పటికే చాలావరకు హాస్టల్ భవనాలు, పాఠశాల భవనాలు నాని కూలిపోయే ప్రమాదం ఉందని వాటిని వెంటనే కూల్చివేసి నూతన భవనాలు నిర్మించాలని డిమాండ్ చేశారు. 8వేల కోట్ల పైచిలుకు ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ పెండింగ్లో ఉండడంవల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని వెంటనే వాటిని విడుదల చేయాలని, ఖాళీగా ఉన్న టీచర్, ఎంఈఓ, డిఇఓ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న విద్యార్థులకు ఉచిత బస్సు పాసులంది ఇవ్వాలని, విద్యార్థులకు పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ కాస్మోటిక్స్ చార్జీలను పెంచాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్. ఈ సమావేశంలో రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్ మాస్ సావిత్రి రాష్ట్ర సహాయ కార్యదర్శి మాల జబ్బర్ నాయక్ పాల్గొన్నారు. సంఘంలో చేరిన వారు సగ్గు నాగేంద్ర, బి. శశాంక్, షేక్ షహీన్, గణేష్ శివ శంకర్ బెంజిమెన్, భగత్ సింగ్ రవి సందీప్ రాజేష్ షఫీ అరుణ్, వరుణ్ సాయిల్ నవీన్ సందీప్ చంద్రకాంత్ తదితరులు చేయడం జరిగింది.




# యువతిపై 10 మంది సామూహిక అత్యాచారం

**నిందితుల ఆరెస్టు**

జనగామ జిల్లా జై భీమ్ న్యూస్

ప్రేమ, స్నేహం పేరుతో యువతి (18)ని నమ్మించి పలువురు యువకులు ఆమెపై సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. జనగామ జిల్లా కేంద్రానికి చెందిన ఓ యువతికి అదే పట్టణానికి చెందిన మహమ్మద్ ఒవైసీ అనే యువకుడు ప్రేమ పేరుతో దగ్గరై శారీరకంగా వాడుకున్నాడు. ఈ క్రమంలో ఒవైసీ సహకారంతో అతడి స్నేహితులైన జనగామకు చెందిన ముత్యాల పవన్కుమార్, బొద్దుల శివకుమార్, అబ్దుల్ ఖయ్యూం, పుస్తకాల సాయితేజ, ముత్తడి సుమంత్రెడ్డి, గుండ సాయిచరణ్రెడ్డి, ఓరుగంటి సాయిరాం, నెల్లుట్లకు చెందిన నూకల రవి, పసరమడ్లకు చెందిన జెట్టి సంజయ్ స్నేహం పేరుతో యువతికి దగ్గరయ్యారు. ఈ ఏడాది జూన్లో మాట్లాడుకుందామని యువతిని ఒవైసీ అతని స్నేహితులు బయటకు పిలిపించారు. అనంతరం ఆమెను కారులో ఎక్కించుకొని జనగామలోనే ఓ గదికి తీసుకెళ్లి ఒకరి తర్వాత ఒకరు అత్యాచారానికి ఒడిగట్టారు. భయపడిన యువతి విషయం బయటకు చెప్పలేదు. అనంతరం వారిలో ఓ యువకుడు యువతిని ప్రేమిస్తున్నానని నమ్మించి గోవా తీసుకెళ్లి అక్క డ కూడా ఆమెను శారీరకంగా వాడుకున్నాడు. జనగామకు తిరిగొచ్చాక బాధితురాలు తన చిన్నమ్మ సాయంతో ఇటీవల పోలీసులను ఆశ్రయించింది. పోలీసులు విచారించి బాధితురాలిపై 10 మంది యువకులు సామూహిక అత్యాచారానికి పాల్పడినట్లు నిర్ధారించారు. బుధవారం జనగామలో వారందరినీ అదుపులోకి తీసుకొని రిమాండ్కు తరలించారు. నిందితుల నుంచి 3 సెల్ఫోన్లు, కారును స్వాధీనం చేసుకున్నారు.యువతికి తల్లిదండ్రులు లేకపోవడంతో చిరు వ్యాపారం చేసే చిన్నమ్మ సంరక్షణలో ఉంటోంది.కాగా, ప్రధాన నిందితుడు ఒవైసీ జనగామలో కారు డ్రైవర్గా పనిచేస్తున్నట్టు తెలిసింది. నిందితులందరూ అవివాహితులే.

# పోక్సో కేసులో నల్గొండ జిల్లా కోర్టు మరో సంచలన తీర్పు

నల్గొండ జిల్లా జై భీమ్ న్యూస్

11 ఏళ్ల మైనర్ బాలికపై అత్యాచారం,హత్య చేసిన ఘటనలో నిందితుడు మహ్మద్ ముక్రం కు ఉరిశిక్ష విధిస్తూ సంచలన తీర్పు చెప్పిన న్యాయమూర్తి రోజా రమణి... 2013లో వన్ టౌన్ పీఎస్ పరిధిలో నిందితుడిపై కేసు నమోదు.. సైంటిఫిక్ ఎవిడెన్స్,సాక్ష్యాధారాలు పరిశీలించిన అనంతరం నిందితుడికి ఉరిశిక్ష,రూ 1.10 లక్షల జరిమానా,బాధిత కుటుంబానికి రూ 10 లక్షల కంపెన్సెషన్ ప్రకటించిన కోర్టు.

# మంత్రి వివేక్ ఇలాకాలో మందు బస్తాల కరువు

**యూరియా కోసం పడిగాపులు కాస్తున్న రైతులు**

**యూరియా బస్తాలను మహారాష్ట్రకు అక్రమంగా తరలిస్తున్నారని రైతుల ఆందోళన**

మంచిర్యాల జిల్లా జై భీమ్ న్యూస్





ప్రస్తుత ప్రభుత్వంలో నీటి కొరతతో పాటు మందు బస్తాల కరువు నెలకొందని చెన్నూరు మండల కేంద్రంలో రైతులు ఆందోళన చేపట్టారు. మంత్రి వివేక్ వెంకటస్వామి నియోజకవర్గంలోనే యూరియా కొరత ఉందని, గత వారం రోజులుగా అడికాపులు కాస్తున్న మందు బస్తాలు లేవని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉంటే యూరియా అంతా ఇతర రాష్ట్రాలకు అక్రమంగా తరలిస్తున్నారని రైతులు వ్యక్తపరచడంపై అధికారులకు పలు అనుమానాలకు తావిస్తుంది. మంత్రి ఇలా కాలు మందు బస్తాల కరువు పై గౌరవ ముఖ్యమంత్రి స్పందించి రైతుల పక్షాన నిలబడతారో లేదా సంబంధిత అధికారుల పక్షాన నిలబడతారు వేచి చూడాలి మరీ.

# గీసుగొండలో మాజీ మంత్రి హరీష్ రావు పార్టీ శ్రేణులతో సమావేశం

**వినాయక చవితి తర్వాత స్థానిక సంస్థ ఎన్నికలు**

**సిద్ధంగా ఉండాలని పార్టీ శ్రేణులకు సూచన**

**ఎరువులు అందివ్వని కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్దిచెప్పడానికి రైతులు సిద్ధం**



వరంగల్ జిల్లా జేపీ న్యూస్

స్థానిక సంస్థ ఎన్నికలు ఎప్పుడు వచ్చిన సిద్ధంగా ఉండాలని మాజీ మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. గురువారం గీసుగొండ మండలం కొనాయిమాకుల గ్రామంలో మాజీ జెడ్పీటీసీ పోలీస్ ధర్మారావు నివాసంలో మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డితో కలిసి కార్యకర్తలతో సమావేశమయ్యారు. ఎరువుల కొరతపై, రైతులు ఎదుర్కొంటున్న సమస్యల గురించి అడగగా.. సరైన సమయంలో పంటలకు ఎస్సారెస్పీ కాలువ ద్వారా నీళ్ళివ్వక.. కావాల్సిన ఎరువులు అందివ్వక పోవడం వల్ల సొసైటీలలో కూర్చోలేక పోతున్నామని సొసైటీ చైర్మన్లు హరీష్ రావుకి తెలియచేశారు. అనంతరం మాజీ మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ.. కాంగ్రెస్ అంటేనే కరువని.. రైతులను ఆదుకోవాలన్న చిత్తశుద్ధి ఈ ప్రభుత్వానికి లేదని అన్నారు. రైతులకు అప్పుడు ఇప్పుడు అండగా బిఆర్ఎస్ ఉంటుందని తెలిపారు.వచ్చే వినాయక చవితి తర్వాత స్థానిక సంస్థ ఎన్నికల నోటిఫికేషన్ వచ్చేలా ఉందని కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. సోషల్ మీడియా వేదికగా కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను తిప్పికొట్టాలని యువతకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి, రాష్ట్ర నాయకులు ఎర్రోళ్ల శ్రీనివాస్, సతీష్ రెడ్డి, నియోజకవర్గంలోని వివిధ మండలాల నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# దేశం కోసం స్వాతంత్ర్యం

**కానీ ఎవరి కోసం ఈ స్వేచ్ఛ?**
**డాక్టర్ బరిగెల శివ**
**జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్**

హైదరాబాద్ (జై భీమ్ న్యూస్)

78 ఏళ్ల క్రితం దేశం కోసం వేలాది మంది ప్రాణాలు అర్పించారు. వారి త్యాగాల వల్లే మనకు స్వాతంత్ర్యం వచ్చింది. కానీ నేడు ఆ స్వేచ్ఛ ఎవరి కోసం పనిచేస్తోంది అనే ప్రశ్న ప్రజల హృదయాల్లో మళ్లీ మళ్లీ వినిపిస్తోంది. స్వాతంత్ర్యం అంటే కేవలం జెండా ఎగరేయడం కాదు పేదరికం, కుల వివక్ష, అవినీతి, నిరుద్యోగం, అణచివేత తొలగిపోవడం. కానీ వాస్తవం ఏమిటంటే కోట్లాది మంది పేదరికంలోనే ఉన్నారు, భూహక్కులు లేవు, చదువుకు అవకాశాలు పరిమితం, ఆరోగ్య సేవలు అందని లోటు, రాజకీయ నాయకుల స్వార్థపూరిత పాలన. "దేశం కోసం" అని నినదించిన వీరుల కలలు నేడు విరిగిపోతున్నాయా? అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. నిజమైన గౌరవం అంటే త్యాగాల సారాన్ని కాపాడటం, దేశాన్ని సమానత్వం, న్యాయం, సౌభ్రాతృత్వం దిశగా నడపడం అని నిపుణులు చెబుతున్నారు.



# చెరువులో రియల్ ఎస్టేట్ ప్రాజెక్ట్ - తొలగించిన హైడ్రా



హైద్రాబాద్ జై భీమ్ న్యూస్

రియల్ ఎస్టేట్ సంస్థలను గుడ్డిగా నమ్మితే నట్టేట మునిగిపోతారు. దానికి ఈ ఘటనే ఉదాహరణ. రంగారెడ్డి జిల్లా గండిపేట మండలం నెక్నాంపూర్ గ్రామంలోని నెక్నాంపూర్ చిన్న చెరువులో ఆక్రమణలను హైడ్రా తొలగించింది. చెరువు ఎఫ్.టీ.ఎల్, బఫర్ జోన్లలో పూజ క్రాఫ్టెడ్ హోమ్స్ నిర్మాణ సంస్థ నిర్మాణాలు చేపట్టిది. దాదాపు రెండున్నర ఎకరాల మేర మట్టిని నింపి.. రహదారులు వేసింది. వీటన్నింటినీ హైడ్రా తొలగించింది. చెరువులో నింపిన మట్టిని కూడా టిప్పర్లతో, జేసీబీలతో తొలగించి.. పూజ క్రాఫ్టెడ్ హోమ్స్ నిర్మాణ సంస్థకు చెందిన స్థలంలో హైడ్రా వేసింది. ఇదే సమయంలో పూజ క్రాఫ్టెడ్ హోమ్స్ నిర్మాణ సంస్థ యజమానులపై కేసులు పెట్టారు. నెక్నాంపూర్ చిన్న చెరువు 9 ఎకరాల మేర ఉండగా రెండున్నర ఎకరాలకు పైగా కబ్జా చేశారు. నెక్నాంపూర్ చిన్న చెరువు హైదరాబాద్ ప్రాంతంలో భూగర్భ జలాలు, వరదల నివారణ, పర్యావరణ సమతుల్యతకు కీలకం. గతంలో కూడా ఈ ప్రాంతంలో ఆక్రమణలు జరిగాయి. నిజానికి ఈ ఆక్రమణలు తొలగించడం ఇది మొదటి సారి కాదు. ఇది నాలుగోసారి జరిగిన తొలగింపు. అనుమతులు రద్దు చేసినప్పటికీ నిర్మాణాలు కొనసాగాయి. 2024 మార్చిలో తెలంగాణ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు (టిఎస్ పీసీబీ) పూజ క్రాఫ్టెడ్ హోమ్స్ మరియు ఆనంద హోమ్స్కు నోటీసులు జారీ చేసింది. రియల్ ఎస్టేట్ సంస్థ నుంచి ఎలాంటి ప్రకటన రాలేదు. ఇలాంటి సంస్థల్లో ఇళ్లు కొనుగోలు చేస్తే .. వినియోగదారులు తర్వాత ఇబ్బందిపడే అవకాశం ఉంది.

# అడిషనల్ డీసీపీ రవికి ఇండియన్ పోలీస్ మెడల్

వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్



79వ పంద్రాగస్టు వేడుకలను పురస్కరించుకొని వరంగల్ పోలీస్ కమిషనరేట్ లో పరిపాలన విభాగం అదనపు డీసీపీగా విధులు నిర్వహిస్తున్న నల్లమల రవికి ఇండియన్ పోలీస్ మెడల్ కు ఎంపిక చేస్తూ కేంద్ర ప్రభుత్వం గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. మహబూబ్ నగర్ జిల్లా ఏనుగొండ ప్రాంతానికి చెందిన అడిషనల్ డీసీపీ నల్లమల రవి ఉస్మానియా విశ్వ విద్యాలయంలో యం.ఎస్సీ పూర్తి చేసి 1991 సంవత్సరంలో ఎస్. ఐ గా ఎంపికై శిక్షణ అనంతరం మెదక్ జిల్లాలోని శివం పేట,తుప్రాన్,మునిపల్లె పోలీస్ స్టేషన్లలో ఎస్.ఐ గా చేసి సిఐగా పదోన్నతి పొంది అమ్రాబాద్, మిర్యాలగూడ, సదాశివాపేట సర్కిల్ పోలీస్ స్టేషన్ సిఐ పనిచేశారు. అలాగే డి.ఎస్పీగా సంగారెడ్డి, జహిరాబాద్, అడిషనల్ డీసీపీ కరీంనగర్ పోలీస్ ట్రయినింగ్ సెంటర్ ప్రిన్సిపాల్ గా పని చేశారు.ముఖ్యంగా అదనపు డీసీపీ నక్సల్ ప్రాబల్యం వున్న పోలీస్ స్టేషన్లలో సమర్ధవంతంగా పనిచేయడంతో పాటు, సమస్యాత్మాక ప్రాంతాల్లో కూడా విజయవంతం విధులు నిర్వహించి అధికారుల మన్ననలు పొందడంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం, స్వచ్చంద సంస్థల నుండి పలు అవార్డులను అందుకున్నారు. ఈ సందర్భంగా పోలీస్ మెడల్ ఎంపికైన అడిషనల్ డీసీపీ రవికి వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ తో పాటు డీసీపీ లు, అడిషనల్ డీసీపీ,ఏ. ఎస్పీలు,ఇతర పోలీస్ అధికారులు సిబ్బంది అభినందనలు తెలిపారు.

## హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఫర్ ఇండియా సౌత్ ఇండియా వైస్ ప్రెసిడెంట్గా చాడ రవీందర్రెడ్డి నియామకం

జై భీమ్ న్యూస్, హన్మకొండ

హనుమకొండలోని గోపాలపురం ద్వారకా సాయి కాలనీ చెందిన చాడ రవీందర్ రెడ్డి, గత పది సంవత్సరాల నుండి సంస్థ అభివృద్ధికి పాటుపడుతూ, మానవ హక్కుల పరిరక్షణ కోసం, హక్కుల పురోగతి కోసం పాటుపడుతున్న రవీందర్ రెడ్డి గతంలో వివిధ పదవులలో పని చేసిన సేవలను గుర్తించి హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఫర్ ఇండియా జాతీయ చైర్మన్ చెన్నుపాటి శ్రీకాంత్, సౌత్ ఇండియా ఉపాధ్యక్షుడిగా రవీందర్ రెడ్డిని నియమించడం జరిగినది. ఈ పదవిలో రెండు సంవత్సరాల కాల పరిమతి కొనసాగుతారు.ఈ సందర్భంగా తన నియామకానికి సహకరించిన,జాతీయ ఉపాధ్యక్షుడు భేతి తిరుమల్ రావు, రంగు శ్యాంసుందర్కి కృతజ్ఞతలు తెలిపారు.



# పైడిపల్లి శివారులో నిర్మాణం చేపట్టిన 70 రెండు పడక గదులను పరిశీలించిన ఎమ్మెల్యే నాగరాజు





**జై భీమ్ న్యూస్ వరంగల్**

క్షేత్రస్థాయిలో పర్యటించి మరమ్మతు పనులను పరిశీలించి వేగవంతంగా పనులు పూర్తి చేసిపంపిణీకి సిద్ధం చేయాలనీ అన్నారు. అర్హులైన ప్రతి దివ్యంగ లబ్ధిదారులకు రెండు పడకల గదులను కేటాయించాల కృషి చేస్తాన్న ఎమ్మెల్యే నాగరాజు. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 3వ డివిజన్ పరిధిలోని పైడిపల్లి శివారు లో 6 బ్లాక్లు గా 70 రెండు పడక గదుల భవన సముదాయాన్ని నేడు గౌరవ వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి శ్రీ కేఆర్ నాగరాజు పరిశీలించారు. ఈ సందర్భంగా రెండు పడక గదులలో ఆర్ అండ్ బి శాఖచే చేపడుతున్న మరమ్మతులు, ట్రాన్స్ఫార్మర్స్ ఏర్పాటు, ఎలక్ట్రికల్ పనులను పరిశీలించారు. వేగవంతంగా పూర్తి చేసి దివ్యంగ లబ్ధిదారులకు అందించుటకు సిద్ధం చేయాలనీ అన్నారు. మున్సిపల్ కార్పొరేషన్ వారి ఆధ్వర్యంలో నిర్మించిన అంతర్గత రోడ్డును ఎమ్మెల్యే నాగరాజు పరిశీలించి, ప్రాంగణంలో పలు రకాల మొక్కలను నాటి గ్రీనరిని పెంచుటకు మున్సిపల్ ఉద్యానవనాల అధికారినకు పలు సూచనలు చేశారు. ఈ ప్రాంత ప్రక్కకు ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురికాకుండా ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ ప్రసన్న రాణి, స్థానిక కార్పొరేటర్ జన్ను శీభరాణి అనిల్ కుమార్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక లారీలను నియంత్రణ చేయకపోవడంతోనే కుంగిన బ్రిడ్జి




**బ్రిడ్జి కూలడానికి ప్రధాన కారణం ఇసుక దందానే**
**బడే నాగజ్యోతి బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జి**

**ములుగు జిల్లా జై భీమ్ న్యూస్**

అధికలోడుతో ఇసుక లారీలు నడుస్తూ క్రమంలో బ్రిడ్జి కుంగిపోయిందని దీనికి ప్రధాన కారణం ఇసుక దందానే అని ములుగు నియోజకవర్గ ఇంచార్జి బడే నాగజ్యోతి ఒక ప్రకటనలో ఆరోపించారు. ఈ మేరకు గురువారం రోజున ములుగు జిల్లాలోని జెడి మల్లంపల్లి మండలంలోని కెనాల్ దగ్గర ఉన్న కుంగిన బ్రిడ్జిని పార్టీ శ్రేణులతో కలిసి బడే నాగజ్యోతి గారు పరిశీలించారు. తదనంతరం బడే నాగజ్యోతి మాట్లాడుతూ బిడ్జి కూలడానికి ప్రధాన కారణం ఇసుక దందానే, ఇసుక లారీలను నియంత్రణ చేయకపోవడంతో బ్రిడ్జి కూలిపోయిందని దీనికి బాధ్యత వహించాల్సిన అధికారులు చేతులెత్తయడం దురదృష్టకరమని ఆమె అన్నారు. కాంట్రాక్టర్ నిర్లక్ష్యం కూడా ఉందని ఆమె ఆరోపించారు. రోజురోజుకు వేయిల కొద్దీ ఇసుక లారీలు ఇసుకను తరలిస్తుండగా మంగపేట నుండి జెడి మల్లంపల్లి వరకు రోడ్లు గుంతల మయంగా మారి రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న పట్టించుకోవడం అధికారులు స్పందించడం అన్నారు. డి.ఎం.ఎఫ్.టి ఫండ్ ఉన్న కూడా రోడ్డు మరమ్మత్తుల కోసం నిధులు వినియోగించుకోవడంలేదని పత్రిక ముఖంగా ఆమె అధికారులు కోరారు. రాకపోకలకు అంతరాయం జరుగుతుందని ఈ మార్గంలో ప్రయాణించే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రత్యామ్నాయ మార్గాల కోసం కిలోమీటర్లు అదనంగా ప్రయాణించాల్సి వస్తుందని, వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో వేములపల్లి బిక్షపతి, ములుగు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఆకుతోట చంద్రమౌళి, మాజీ ఎంపీటీసీలు పోరిక విజయరామ్ నాయక్, ఈసం రామ్మూర్తి, రామ సహాయం శ్రీనివాస్ రెడ్డి, మాధురి రామయ్య, ఇరుప విజయ, ఆరేపల్లి కిషన్, కోడపాక మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రవ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తం గా ఉండాలి




**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

**జై భీమ్ న్యూస్ వరంగల్**

వర్షాల నేపథ్యంలో రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల, విపత్తుల నిర్వహణాశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, చీఫ్ సెక్రెటరీ రామకృష్ణ రావుతో కలసి హైద్రాబాద్ నుండి జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన అనంతరం వివిధ శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా, అదనపు కలెక్టర్ సంధ్యారాణి తో కలిసి అన్ని శాఖల అధికారులతో రివ్యూ చేసి పలు ఆదేశాలు జారీ చేసారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భారీ వర్షాల నేపథ్యంలో ప్రభుత్వం జారీ చేసిన ఆదేశాలను అన్ని శాఖల అధికారులు తు.చా. తప్పకుండ పాటించాలని, గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు ప్రతీ శాఖ అధికారులు వారి పరిధిలో గల విధులను బాధ్యతలను సజావుగా నిర్వర్తించాలన్నారు. విధులలో ఎలాంటి నిర్లక్ష్యం వహించిన చర్యలు తప్పవన్నారు. కాజ్వేల మీద ఎవ్వరు ప్రయాణం చేయకుండా చూడాలని, చెరువులు తెగే పరిస్థితి ఉంటే వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు అధికారులు హెడ్ క్వార్టర్ మెయింటైన్ చేయాలనీ, వర్షాల వల్ల ప్రజలకు ఎలాంటి నష్టం జరగకుండా జాగ్రత్త లు తీసుకోవాలన్నారు. కరెంట్ స్తంభాలు వద్ద జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రధాన రహదారి వద్ద నీరు ఎక్కడ అయిన ఆగిపోతే వెంటనే స్పందించాలన్నారు. శిథిలావస్థ భవనాల్లో నివసించే వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. పునరావాస కేంద్రాల ఏర్పాటు చేయాలన్నారు. ప్రజలు ఎవరు కూడా బయటకు రాకుండా చూడాలని, భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు ఇండ్ల నుండి బయటకు వచ్చి ఇబ్బందులు పడకుండా, టామ్ టామ్ వేపించి ప్రజలను అలర్ట్ చేయాలన్నారు. పొంగి పోర్లే వాగుల వద్ద ఎవరు వెళ్లకుండా చూడాలని, వర్షాల వల్ల సీజనల్ వ్యాధులు, వైరల్ ఫీవర్ లాంటి వ్యాధులు ప్రబల కుండ జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. అత్యవసర పరిస్థితులు ఎదురైన వెంటనే స్పందించేందుకు కలెక్టరేట్లో కంట్రోల్ రూమ్ 24/7 పని చేస్తుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. భారీ వర్షాల వల్ల వరదలు, ఇళ్లకు నష్టం, రహదారులు ధ్వంసం, చెట్లు కూలిపోవడం వంటి విపత్కర పరిస్థితులు ఎదురైన సందర్భంలో వెంటనే కంట్రోల్ రూమ్కు 1800 425 3424, 9154252936 సమాచారం అందించాలాని కలెక్టర్ తెలిపారు. జిల్లా ప్రజలందరూ అప్రమత్తంగా ఉండి, సమస్యలను తక్షణమే తెలియజేయలని, అధికారులు వెంటనే చర్యలు తీసుకుంటారన్నారు. ఈ సమావేశంలో జెడ్పి సీ.ఈ.ఓ రామీరెడ్డి, డి.ఎం.హెచ్.ఓ డాక్టర్ సాంబశివరావు, డి.పి.ఓ కల్పన, డిఎఓ అనురాధ, ఎన్పి.డి.సి.ల్, ఎస్.ఈ గౌతమ్ రెడ్డి, ఎన్డి.ఆర్.ఎఫ్ ఇన్స్పెక్టర్ రవి, ఎస్డీఆర్ఫ్, సంబంధిత శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పునరావాస కేంద్రంలో ఉన్న వారు అధైర్య పడొద్దు

**జిల్లా యంత్రాంగం అండగా ఉంది**
**కలెక్టర్ డాక్టర్ సత్య శారద**




**జై భీమ్ న్యూస్ వరంగల్**

భారీ వర్షాల నేపథ్యంలో వరంగల్ నగరంలోని జలమయమైన లోతట్టు ప్రాంతాలైన ఎన్టీఆర్ నగర్, సంతోషిమాత కాలనీ, బృందావన్ కాలనీ నిర్వాసితులకు పోతన రోడ్లోని మరాఠీ భవన్లో నిర్వహిస్తున్న పునరావాస కేంద్రాన్ని కలెక్టర్ డాక్టర్ సత్య శారద గురువారం సందర్శించి అందుతున్న తాగునీరు, ఆహారం, వైద్య సదుపాయాలు, వసతులను అడిగి తెలుసుకున్నారు. వడ్డిస్తున్న భోజన నాణ్యతను పరిశీలించి కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మరో రెండు రోజులు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ ప్రకటించిన నేపథ్యంలో పునారావస కేంద్రాన్ని విడిచి వెళ్లకూడదని, జిల్లా యంత్రాంగం అహర్నిశలు ప్రజల రక్షణ కోసం పాటుపడుతుందని ఎవరు ఆందోళన చెందకూడదని హామీ ఇచ్చారు. కలెక్టర్ వెంట తహసిల్దార్ ఇక్బాల్, రెవెన్యూ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# లైసెన్స్ లేకుండా వాహనం నడిపిన ఇరువురికి జరిమానా

**వరంగల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ కే సుజాత**

**వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్**

వరంగల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో లైసెన్స్ లేకుండా వాహనం నడిపి పట్టుబడ్డ 2 మంది వాహనదారులకు వరంగల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ అబ్బోజు వెంకటేశం 2000/- రూపాయలు జరిమాన విధించినారు. డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో 22 మందికి 24,000/- రూపాయల జరిమాన విధించినారని వరంగల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ కే సుజాత తెలిపారు.

# బంజారా గిరిజనుల సాంప్రదాయానికి ప్రతీక తీజ్ పండుగ

**తీజ్ ఉత్సవాలలో పాల్గొన్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి**



**జై భీమ్ న్యూస్ హన్మకొండ**

తీజ్ ఉత్సవాలు గిరిజన, బంజారాల సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తున్నాయని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. వేలేరు మండలం చింతల్ తండా గ్రామంలో నిర్వహించిన తీజ్ వేడుకలలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా బంజారా యువతులు, మహిళలు 9రోజుల పాటు అత్యంత భక్తి శ్రద్దలతో, నియమ నిష్ఠలతో పెంచిన గోధుమ మొలకల బుట్టను తల పై ఎత్తుకోగా బంజారా యువతులు, మహిళలు నృత్యం చేసి సందడి చేశారు. ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ బంజారా గిరిజన యువతులు, మహిళలు అత్యంత భక్తిశ్రద్ధలతో, ఆనందంగా తీజ్ పండుగను జరుపుకుంటారని పేర్కొన్నారు. ప్రకృతిని ఆరాధిస్తు జరుపుకునే తీజ్ పండుగ ఉత్సవాల్లో పాల్గొన్నడం చాలా ఆనందంగా ఉన్నదని తెలిపారు. పూర్వకాలం నుండి వస్తున్న ఆచారాలను, సంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపైన ఉందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ చట్టసవరణ ఆర్డినెన్స్కు గవర్నర్ ఆమోదం

**హైదరాబాద్,ఆగస్ట్14(జై భీమ్ న్యూస్) :**

తెలంగాణ మున్సిపల్ చట్ట సవరణ ఆర్డినెన్స్కు గవర్నర్ ఆమోదం లభించింది. ఆర్డినెన్స్ 3కి గవర్నర్ ఆమోదం లభించడంతో న్యాయశాఖ గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ ఆర్డినెన్స్ ద్వారా సంగారెడ్డి జిల్లాలో ఇంద్రీశం, జిన్నారం మున్సిపాలిటీల ఏర్పాటుకు ఆమోదం లభించింది. మున్సిపల్ ఛైర్మన్లు, వైస్ ఛైర్మన్లు, కార్పొరేషన్ల మేయర్లు, డిప్యూటీ- మేయర్ల ఎన్నికల్లో రాజ్యసభ సభ్యులకు సైతం ఓటు-హక్కు కల్పించేలా తెలంగాణ మున్సిపల్ చట్టంలోని సెక్షన్-20కి సవరణ చేశారు.

## లష్కర్ సింగారం పట్టణ ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్






**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

హనుమకొండ లష్కర్ సింగారంలోని పట్టణ ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రంలో ఈ రోజు ఎంతమందిని పరీక్షించారు, ఈహెచ్ఎంఐఎస్ ఆన్లైన్ పోర్టల్ లో నమోదు చేసిన వివరాలను కలెక్టర్ వైద్యాధికారి డాక్టర్ హైదర్ ను అడిగి తెలుసుకున్నారు. అలాగే ఈ- ఔషధీ పోర్టల్ లో నమోదు చేసిన మందుల వివరాలను , సెంట్రల్ మెడికల్ స్టోర్ నుంచి అందుకున్న మందుల వివరాలను, ఇష్యూ చేసిన వివరాలను అలాగే స్టోర్ లో నిల్వ ఉన్న మందులను పరిశీలించారు. టీబీ ముక్త్ అభియాన్ లో ఎంత మందిని పరీక్షించారు , ఏ ఏ హై రిస్క్ గ్రూపుల వారిని పరీక్షించారు, వారి వివరాల నమోదు, పి హెచ్ సి లో నమోదు చేసిన గర్భిణీల వివరాలు, ఎన్ సి డి లో బిపీ,షుగర్ నిర్ధారణ, మందుల పంపిణీ , ఫాలో అప్ వివరాలను పరిశీలించారు.టీబీ హై రిస్క్ గ్రూపుల వారికి స్క్రీనింగ్ ఎక్కువ సంఖ్యలో నిర్వహించాలని వైద్యాధికారి, వైద్యులకు సూచించారు. నమోదైనటువంటి గర్భిణీ స్త్రీలకు ఏ సేవలు అందిస్తున్నారు ,అలాగే ప్రసవానంతర సేవలను ఏ విధంగా అందిస్తున్నారనే వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఫీవర్ సర్వే నిర్వహించాలని,డ్రై డే కార్యక్రమం పట్ల ప్రజలకు భాగస్వాములను చేస్తూ అవగాహన కలిగించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య, పట్టణ ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ హైదర్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## కార్పొరేటర్ లావుడియా రవి నాయక్ తీజ్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో తీజ్ ఉత్సవాలు



**వరంగల్ జిల్లా జై భీమ్ న్యూస్**

గుండ్ల సింగారంలో తీజ్ ఉత్సవాలు మూడవ రోజున అమ్మాయిలు గ్రామ ప్రజలు తొమ్మిది రోజులపాటు అంగరంగ వైభవంగా ఆటపాటలతో బంజారా ప్రతి ఏటా సాంప్రదాయ పద్ధతిగా జరుపుకునే పండుగ ఏక్ జాత్- ఏక్ వాత్ -ఏక్ వాట్ గ్రేటర్ వరంగల్ లోని బాలాజీ బంజారా కాలనీ బంజారా కుటుంబం ఒకే వేదికపై మన సంస్కృతి సాంప్రదాయాలను విశ్వవ్యాప్తిగా చేస్తూ రాష్ట్రస్థాయి జాతీయస్థాయిలో గోర్ బంజారా పవిత్ర పండుగ అయినా తీజ్ ఉత్సవాలను సెకండ్ డివిజన్ కార్పొరేటర్ లావుడియా రవి నాయక్ మరియు మాజీ కార్పొరేటర్ బానోత్ కల్పన సింగ్ లాల్ , శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ తీజ్ ఉత్సవాల జిల్లా ప్రధాన కార్యదర్శి లావుడియా రాజు నాయక్, ముఖ్య సలహాదారులు పోరిక ఈశ్వర్ సింగ్, నునావత్ జవహర్ లాల్, మూడవత్ రామచంద్రు నాయక్, గుగులోతు హనుమంతు, భూక్య మోహన్ నాయక్ ,మాలోతు పులి రాజు, గుగులోతు శ్రీనివాస్, అజ్మీర వెంకటేష్, శ్రీను ,ఈశ్వర్ ,భూక్య మురళి ,బోడ రాజేందర్, ధర్మానాయక్ ,వెంకయ్య నాయక్, ఈశ్వర్ సింగ్ ,చోక్లా నాయక్ ,లాలూ నాయక్ ,కిషన్ ,మంజీ నాయక్, శంకర్, శ్రీనివాస్ ,వెంకన్న , బానోత్ హరిలాల్ ,రాందాస్ ,పాన్య నాయక్, రమేష్ నాయక్ ,రాజు నాయక్, దేవ్ సింగ్ నాయక్, బాలు నాయక్, రవినాథ్, జాట్ మాల్ నాయక్, పఠాన్ నాయక్ ,తారాచంద్, హరి సింగ్ నాయక్ ,శివాని, స్వాతిక , సబిత, సంగీత ,సరిత ,వసంత, మహేశ్వరి, మనస్విని, ప్రశాంతి, తరుణి, వైష్ణవి, హారిక, బిందు ప్రియా, కావ్య, అలేఖ్య, దీప్తి, శార్వాణి, సాయి ప్రియ, మేఘన, వెన్నెల,అనూష, మొదలైన వారు పాల్గొనడం జరిగింది కావున ప్రజలందరూ పెద్ద ఎత్తున హాజరై తీజ్ తొమ్మిది రోజులు అంగరంగ వైభవంగా నిర్వహించాలని కమిటీ సభ్యులందరూ నిర్ణయించడం జరిగింది. కావున రోజు సాయంత్రం 6 గంటల నుండి కార్యక్రమానికి ప్రజలందరూ పాల్గొనాలని కోరడం జరిగింది.



# స్వాతంత్ర్య స్ఫూర్తిని సామాజిక అభివృద్ధికి ఉపయోగించాలి









**జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి డాక్టర్ జి.శ్రీధర్ సుమన్**

**కేంద్ర సమాచార శాఖ తెలుగు స్వాత్రంత్య పోరాట యోధుల ఫోటో ఎగ్జిబిషన్ ప్రారంభించిన డీ.ఐ.ఈ.ఓ.**

**యువత బాధ్యతాయుత ప్రవర్తనే అభివృద్ధికి దోహదపడుతుందని సూచన**

**రెండు రోజుల పాటు నగరంలో కొనసాగనున్న ప్రదర్శన**

**జై భీమ్ న్యూస్ వరంగల్**

భారతదేశానికి స్వేచ్ఛా వాయువులు అందించేందుకు స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్న మహనీయుల స్ఫూర్తిని నేటి యువత గ్రహించాలని వరంగల్ జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి డాక్టర్ జి. శ్రీధర్ సుమన్ పేర్కొన్నారు. భారత ప్రభుత్వ సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ యొక్క సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ఫీల్డ్ పబ్లిసిటీ వరంగల్ కార్యాలయం ఆధ్వర్యంలో ఎస్.వీ.ఎన్ రోడ్‌లోని ఏవీవీ కాలేజీలో ఏర్పాటు చేసిన తెలుగు స్వాత్రంత్య పోరాట యోధుల ఫోటో ఎగ్జిబిషన్%-%కు ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఫోటో ఎగ్జిబిషన్ నిర్వాహకులైన ఫీల్డ్ పబ్లిసిటీ అధికారి సూరునేని శ్రీధర్ పొందుపర్చిన అరుదైన చిత్రాలు, వివరాలను ఈ సందర్భంగా వివరించారు. తెలుగు స్వాతంత్ర్య సమరయోధుల గురించి నేటి యువత, ప్రజానికానికి సమగ్ర వివరాలు తెలిసి ఉండాలనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం ఫోటో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఆగస్టు 14, 15 తేదీలలో కొనసాగే ఈ ప్రదర్శనను వీక్షించాలని ఆయన సూచించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి డాక్టర్ జి. శ్రీధర్ సుమన్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం పోరాట యోధులు చేసిన త్యాగ ఫలితంగా భారతదేశం స్వేచ్ఛా వాయువులు పీల్చుకుంటూ అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని తెలిపారు. యువత బాధ్యతాయుతంగా ప్రవర్తనతో వ్యక్తిగత, సామాజిక అభివృద్ధికి దోహదపడాలని ఆయన సూచించారు. తెలుగు పోరాట యోధుల చిత్ర ప్రదర్శన ఏర్పాటు అభినందనీయమని నిర్వాహకులను జిల్లా ఇంటర్మీడియట్ అధికారి అభినందించారు. మేరా యువ భారత్ జిల్లా అధికారి అన్వేష్ చింతల మాట్లాడుతూ, యువత తమకు ఇష్టమైన అంశాలలో చూపిన ఉత్సాహం కంటే జీవితాన్ని గొప్పగా మలచుకునేందుకు దోహదపడే ఇలాంటి ఫోటో ఎగ్జిబిషన్ అవకాశాలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఏ.వీ.వీ విద్యాసంస్థల లైఫ్‌టైం మెంబర్ చందా శ్రీకాంత్ మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధులు అయిన తమ తాత చందా కాంతయ్య త్యాగాన్ని ఈ ఫోటో ఎగ్జిబిషన్ ద్వారా గుర్తు చేసుకున్నామని పేర్కొన్నారు. త్యాగధనుల గురించి తెలియచేసే వేదికగా ఏ.వీ.వీ కళాశాలను ఎంచుకున్నందుకు ధన్యవాదాలు తెలిపారు. ఏ.వీ.వీ డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ వి.వెంకటేశ్వర్ రావు మాట్లాడుతూ యువత చెంతకు ఫోటో ఎగ్జిబిషన్ రూపంలో వచ్చిన అరుదైన సమాచారాన్ని తమ జ్ఞాన సంపద పెంపొందించుకునేందుకు ఉపయోగించుకోవాలని సూచించారు. ఇంటర్మీడియట్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ భుజేందర్ రెడ్డి ప్రసంగిస్తూ తెలుగు స్వాతంత్ర్య సమరయోధుల త్యాగశీలతకు ఫోటో ఎగ్జిబిషన్ అద్దంపట్టిందని తెలిపారు. ఫోటో ఎగ్జిబిషన్ పురస్కరించి స్కూల్, కాలేజీ విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన, ప్రసంగం పోటీల విజేతలకు బహుమతుల ప్రదానం చేశారు. అతిథులను ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు. కేంద్ర సమాచార మంత్రిత్వ శాఖ అధికారి శ్రీధర్ సూరునేని నిర్వహించిన ఈ ఫోటో ఎగ్జిబిషన్‌కు వరంగల్ జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి డాక్టర్ జి. శ్రీధర్ సుమన్ ముఖ్య అతిథిగా విచ్చేయగా, మేరా యువ భారత్ జిల్లా అధికారి అన్వేష్ చింతల, ఏవీవీ డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ వి.వెంకటేశ్వర్ రావు , ఏవీవీ ఇంటర్మీడియట్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎ. భుజేందర్ రెడ్డి, ఎన్ఎస్ఎస్ అధికారి కె. శ్రీనివాస్ రావు, కళాశాలల సిబ్బంది, పెద్ద ఎత్తున విద్యార్థి, విద్యార్థులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలి






**వ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టాలి**

**సీజనల్ వ్యాధుల నియంత్రణ పర్యవేక్షణ ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రత్యేకాధికారి డాక్టర్ వాసం వెంకటేశ్వర్ రెడ్డి**

**జిల్లాలో సీజనల్ వ్యాధుల నియంత్రణకు తీసుకుంటున్న చర్యలు, ప్రభుత్వ ఆసుపత్రులలో ఉన్న వైద్య సదుపాయాలపై జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అధ్యక్షతన వైద్యాధికారులతో ప్రత్యేకాధికారి డాక్టర్ వాసం వెంకటేశ్వర్ రెడ్డి సమీక్ష**

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

సీజనల్ వ్యాధుల పట్ల ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని, వైద్యాధికారులు అప్రమత్తంగా ఉంటూ వైద్య సేవలను అందించాలని సీజనల్ వ్యాధుల నియంత్రణ పర్యవేక్షణ ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రత్యేకాధికారి, రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ప్రాజెక్టు డైరెక్టర్ డాక్టర్ వాసం వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో జిల్లాలో సీజనల్ వ్యాధుల నియంత్రణకు తీసుకుంటున్న చర్యలు, ప్రభుత్వ ఆసుపత్రులలో ఉన్న వైద్య సదుపాయాలపై జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ తో కలిసి జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ అప్పయ్య, వివిధ ఆస్పత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో సీజనల్ వ్యాధుల నియంత్రణ, పర్యవేక్షణ వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రత్యేకాధికారి డాక్టర్ వాసం వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టాలని అన్నారు. హనుమకొండ జిల్లాకు డెడికేటెడ్ కలెక్టర్ గా స్నేహ శబరీష్ ఉన్నారని పేర్కొన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లా కు సీజనల్ వ్యాధుల నియంత్రణ, పర్యవేక్షణకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకాధికారిగా తనను నియమించిందని పేర్కొన్నారు. బుధవారం రోజున హనుమకొండ జిల్లా పరిధిలోని వంగపహాడ్ గ్రామంలో క్షేత్రస్థాయిలో పరిశీలన చేశామని తెలిపారు. అదేవిధంగా సిద్దాపూర్ లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించినట్లు చెప్పారు. గ్రామాలు, వార్డులలో పారిశుధ్య నిర్వహణ బాగుండాలని, మురుగు నీరు నిల్వకుండా చర్యలు చేపట్టాలన్నారు. సీజనల్ వ్యాధుల పట్ల వైద్యులు సిబ్బంది అప్రమత్తం గా ఉండాలన్నారు. డెంగ్యూ కేసుల పట్ల ఇక్కడి వైద్యులు అందిస్తున్న వైద్య సేవలు ఎంతో బాగున్నాయని అన్నారు. సీజనల్ వ్యాధుల నియంత్రణకు తీసుకుంటున్న చర్యలలో గ్రామాలలో పంచాయతీ కార్యదర్శులను భాగస్వామ్యులను చేయాలని సూచించారు. కలెక్టర్ ఆధ్వర్యంలో డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్, తదితర వ్యాధుల నియంత్రణ చర్యలు చేపట్టాలని, ఎవరైనా సీజనల్ వ్యాధుల బారిన పడినట్లయితే అలాంటి వారిని గుర్తించి ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన చికిత్సను అందించాలన్నారు. గ్రామాలలో సీజనల్ వ్యాధులపై అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని వైద్యాధికారులకు సూచించారు. హెచ్ఐవి నియంత్రణలో భాగంగా అనుమానిత లక్షణాలతో ఎవరైనా బాధితులు ఉన్నట్లయితే అలాంటి వారిని గుర్తించి హెచ్ఐవి నిర్ధారణ పరీక్షలు చేయించి వారి జీవన ప్రమాణాన్ని పెంచే విధంగా కృషి చేయాలని వైద్యాధికారులకు సూచించారు. వైద్యులు సిబ్బంది అందుబాటులో ఉండి పేషెంట్లకు వైద్య సేవలు అందించాలని, క్షేత్రస్థాయిలో వైద్య శిబిరాలను నిర్వహించాలని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ జిల్లాలో డ్రై డే కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆశాలు, ఏఎన్ఎంలతో గ్రామాలలో ఫీవర్ టెస్టులు చేస్తున్నట్లు తెలిపారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. సమీక్షా సమావేశంలో ముందుగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అప్పయ్య మాట్లాడుతూ డెంగ్యూ కేసులు ఉన్నచోట్ల ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. వైరల్, ఫివర్ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. జనవరి నుండి ఇప్పటి వరకు మలేరియా పొజిటీవ్ ఒక కేసు, డెంగ్యూ పాజిటివ్ కేసులు 48 వరకూ నమోదయ్యాయని తెలియజేశారు. గత సంవత్సరం 182 డెంగ్యూ పాజిటివ్ కేసులు నమోదయ్యాయని తెలిపారు. డీపీవో లక్ష్మీ రమాకాంత్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని గ్రామపంచాయతీలలో ఉన్న తాగునీటి ట్యాంకులను శుభ్రం చేయించినట్లు తెలిపారు. మురుగు నీరు నిలవకుండా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. దోమల నివారణ చర్యల్లో భాగంగా ఆయిల్ బాల్స్ వేస్తున్నామని, దోమల లార్వా పెరగకుండా చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. పారిశుద్ధ్య నిర్వహణ బాగుండే విధంగా చర్యలు చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిఎంహెచ్వో డాక్టర్ మదన్ మోహన్ రావు, జిల్లా ఆస్పత్రుల సమన్వయ అధికారి డాక్టర్ గౌతమ్ చౌహాన్, వివిధ ఆసుపత్రుల వైద్యాధికారులు, ప్రోగ్రాం అధికారులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర దినోత్సవ ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద





**జై భీమ్ న్యూస్ వరంగల్**

స్వాతంత్ర దినోత్సవ ఏర్పాట్లను పటిష్టంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని ఖిలా వరంగల్ ఖుష్ మహల్ లో నిర్వహించనున్న అధికారిక కార్యక్రమాల ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద డి.సి.పి. లు అంకిత్ కుమార్, షేక్ సలిమా, ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి లతో కలసి స్వయంగా క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పందిరులు, మైదాన సదుపాయాలు, వేదిక ఏర్పాటు, గ్యాలరీలు, భద్రతా ఏర్పాట్లు, పారిశుధ్యం, ట్రాఫిక్ నియంత్రణ వంటి అంశాలను సమగ్రంగా తనిఖీ చేశారు. సంబంధిత శాఖల అధికారులతో ప్రతి అంశాన్ని శ్రద్ధగా సమీక్షించి, సమర్థవంతమైన నిర్వహణకు పలు సూచనలు చేశారు. స్వాతంత్ర దినోత్సవం ప్రతి ఒక్కరికి గర్వకారణమైన రోజని, ఈ వేడుకలు భద్రతా ప్రమాణాలు పాటిస్తూ, ప్రజలకు ఇబ్బంది కలగకుండా నిర్వహించాలని అధికారులకు స్పష్టం చేశారు. కార్యక్రమంలో పాల్గొననున్న విద్యార్థులకు తాగునీరు, వైద్య సహాయం, వంటి మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. ముఖ్యఅతిథుల కోసం ప్రత్యేక కూర్చోవడం, శబ్ద వ్యవస్థ, జాతీయ జెండా ఆవిష్కరణకు అవసరమైన ఏర్పాట్లను సమీక్షించారు. వేదిక సమీపంలోని ట్రాఫిక్, పార్కింగ్ ఏర్పాట్లను కూడా పరిశీలించిన కలెక్టర్ స్థానిక పోలీసు మరియు ట్రాఫిక్ అధికారులతో చర్చించి తగిన మార్గదర్శకాలను జారీ చేశారు. ఈ పరిశీలనలో, ఏ.సీ.పీ శుభం, డి.ఆర్.ఓ విజయలక్ష్మి, జెడ్పి సీ.ఈ.ఓ. రామిరెడ్డి, ఆర్డీ.వో సత్యపాల్ రెడ్డి, మున్సిపల్ పోలీసు ఉన్నతాధికారులు, విద్యుత్, విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# మత్తుపదార్థ రహిత సమాజమే మనందరి లక్ష్యం




**వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్**

**వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్**

మత్తు పదార్థ రహిత సమాజం కొసం అందరం సమిష్టిగా పనిచేద్దామని వరంగల్ పోలీస్ కమిషనర్ అధికారులకు పిలుపు నిచ్చారు. నెలవారి నేర సమీక్షా సమావేశాన్ని కాకతీయ విశ్వవిద్యాలయము సమావేశ ప్రాంగణంలో నిర్వహించారు. వరంగల్ కమిషనరేట్ చెందిన పోలీస్ అధికారులు పాల్గోన్న ఈ సమీక్షా సమావేశంలో పోలీస్ కమిషనర్ ముందుగా సుధీర్ఘ కాలంగా పెండింగ్‌లో వున్న కేసులను సమీక్ష జరిపడంతో పాటు పెండింగ్‌కు గల కారణాలను పోలీస్ కమిషనర్ సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులను అడిగి తెలుసుకోవడంతో పాటు కేసుల పరిష్కారం కోసం అధికారులు తీసుకోవాల్సిన చర్యలను పోలీస్ కమిషనర్ అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ మత్తు పదార్థాల నియంత్రణకై విద్యా సంస్థల పరిసరాలతో పాటు, నిర్మానుష్య ప్రదేశాలపై పోలీస్ అధికారులు నిఘా పెట్టాల్సి వుంటుందని. ముఖ్యంగా పోలీస్ అధికారులు వారివారి పోలీస్ స్టేషన్ల పరిధిలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని, ఈ.సిగిరెటు వినియోగంపై నిషేధం అమలులొ వున్నందును ఈ. సిగిరేట్ల వినియోగంపై పోలీసులు నిఘా పెట్టాలని, గంజాయి కేసుల్లోఅధికారులు ప్రధాన నిందితుల అరెస్టుకై ప్రత్యేక చోరవ చూపాల్సి వుంటుందని. నేరాల నియంత్రణకై పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రజల భాగస్వాయ్యంతో సిసి కెమెరాల ఏర్పాటుకై కృషి చేయడంతో సిసి కెమెరాల వినియోగం పట్ల ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు, మద్యం దుకాణాల్లో తప్పని సరిగి సిసి కెమెరాలను ఏర్పాటు చేసుకోనే విధంగా మద్యం దుకాణాల యజమానులను అదేశించాలని. చోరీ కేసులకు సంబంధించి ప్రస్తుతం పరారీలో వున్న నిందితులను పట్టుకొనేందుకుగాను సిసిఎస్ పోలీస్ మరియు స్థానిక పోలీసులు సంయుక్తంగా కల్సి ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలని పోలీస్ కమిషనర్ అధికారులను అదేశించారు. పోలీస్ స్టేషన్ల పనీతీరుపై సిపి మాట్లాడుతూ ప్రతి స్టేషన్‌లోని మహిళా పోలీస్ అధికారులను పోలీస్ స్టేషన్ సంబంధించి అన్ని రకాల విధుల్లోను వారిని వినియోగించుకోవాల్సి వుంటుందని, ముఖ్యంగా సిబ్బంది యోగ క్షేమాల పట్ల అధికారులు దృష్టి సారించాలని. వారికి ఎద్కైన వ్యక్తిగత లేదా శాఖపరమైన సమస్య వుంటే సమస్య పరిష్కారం కోసం సంబంధిత అధికారులు కృషి చేయాలని సిపి సూచించారు. ఈ సమావేశంలో డిసిపిలు షేక్ సలీమా, రాజమహేంద్రనాయక్, అంకిత్‌కుమార్, వరంగ్, జనగాం ఏఎస్పీలు శుభం, చేతన్‌నితిన్, అదనపు డిసిపిలు రవి,ప్రభాకర్‌రావుతో పాటు ఏసిపిలు, ఇన్స్‌స్పెక్టర్లు, ఎస్.ఐలు పాల్గోన్నారు.

# ఫిల్లింగ్ స్టేషన్‌కు భూమి పూజ నిర్వహించిన పోలీస్ కమిషనర్

**వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్**




తెలంగాణ పోలీస్ సంక్షేమ విభాగం అధ్వర్యంలో మడికొండలోని సిటి పోలీస్ ట్రైనింగ్ సెంటర్ అవ రణలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న ఇండియన్ అయిల్ కార్పోరేషన్ ఫిల్లింగ్ స్టేషన్‌కు వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ గురువారం భూమి పూజ నిర్వహించారు. హన్మకొండ , హైదరాబాద్ ప్రధాన రోడ్డు మార్గంలో వాహనదారులకు మరింత నాణ్యంమైన పెట్రో ఉత్పత్తులను అందించేందుకు గాను ఇండియన్ ఆయిల్ కార్పోరేషన్ సిటిసి ప్రాంగణంలో ఫిల్లింగ్ ఏర్పాటు చేసేందుకు ముందుకు రావడం జరిగింది. ఈ సందర్భంగా ఫిల్లింగ్ స్టేషన్ నిర్వహణతో పాటు నిర్మాణం సంబంధించి ఇండియన్ అయిల్ కార్పోరేషన్ తెలంగాణ, అంధ్రప్రదేశ్ ఏగ్జిక్యూటిగ్ డ్కెరక్టర్ పియూష్ మిట్టల్ పోలీస్ కమిషనర్‌కు వివరించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ పోలీస్ శాఖ తరుపున ఏర్పాటు చేస్తున్న ఫిల్లింగ్ స్టేషన్లలో నాణ్యమైన పెట్రోల్, డిజిల్‌ను వాహనదారులు అందించడం ద్వారా ప్రజలకు పోలీస్ ఫిల్లింగ్ స్టేషన్లపై నమ్మకం పెరిగిందని.దీనితో మడికొండ నూతనంగా ఫిల్లింగ్ ఏర్పాటుకు చేయడం జరుగుతోందని సిపి తెలియజేసారు. ఈ కార్యక్రమములో అదనపు డిసిపి సురేష్‌కుమార్, ఏసిపిలు అనంతయ్య, రమణబాబు, ఇన్స్‌స్పెక్టర్లు పుల్యాల కిషన్, రవికుమార్, మంగీలాల్, ఆర్.ఐ ఉదయ్‌భాస్కర్, ఇండియన్ అయిల్ కార్పోరేషన్ ఛీప్ జనరల్ మేనేజర్ ముత్తుకుమరన్, సెల్స్ డివిజన్ అధికారి శరత్‌బాబు,ఛీప్ జనరల్ మేనేజర్ ఎలమారన్‌తో ఇతర పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గోన్నారు.

# 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుందాం

**ఐనవోలు, (జై భీమ్ న్యూస్)**

భారత ప్రభుత్వ పిలుపుమేరకు మండల కేంద్రంలో హర్ ఘర్ తిరంగా మండల ప్రముఖ్ ఆడెపు విక్రమ్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని కేజీబీవీపీ గురుకులం నుండి గురుకుల విద్యార్థినులతో కలిసి తెలంగాణ బొమ్మ సర్కిల్ వరకు జాతీయ తిరంగా ర్యాలీ నిర్వహించి జాతీయ గీతం ఆలపించారు.ఈ ర్యాలీలో దేశభక్తి గీతాలు ఆలకిస్తూ, స్వతంత్ర సమరయోదు లను స్మరించుకుంటూ తద్వారా పిల్లల్లో దేశభక్తిని నింపుతూ ఈ ర్యాలీ సాగింది. ర్యాలీ అనంతరం కేజీబీవీ విద్యార్థి నులకు అరటి పండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో అయినవోలు మండల బిజెపి అధ్యక్షులు మాదాసు ప్రణయ్, ఉపాధ్యక్షులు నరిగె రాజేష్ మరియు జనరల్ సెక్రటరీ పొన్నాల రాజు , రవితేజ, జిల్లా నాయకులు బొల్లెపల్లి మహేశ్వర్ గౌడ్ , ఆడేపు భాస్కర్, సూదుల రవీందర్ రెడ్డి మరియు నరసింహ గౌడ్ ,సాగర్ గౌడ్ పాక కుమార్ స్వామి తదితరులు పాల్గొన్నారు.




## చెరువు మత్తడిని పరిశీలించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద






**జై భీమ్ న్యూస్ వరంగల్**

జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద గురువారం నీటిపారుదల శాఖ అధికారులతో కలిసి సంగెం మండలంలోని ఏలుగూరు రంగంపేట చెరువు మత్తడిని పరిశీలించి వరద ప్రభావం ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ చెరువు నీటి నిల్వ, మత్తడి పరిస్థితి, నీటి ప్రవాహక మార్గాలు అధికారులు అడిగి తెలుసుకుని మత్తడి లో బలహీనమైన ప్రాంతాలు, గండి ప్రమాదాలు ఏర్పడే అవకాశాలపై అధికారులు ఎప్పటికప్పుడు నిఘా వహించాలన్నారు. జల వనరుల పరిరక్షణతో పాటు, ప్రాణాలు ఆస్తులకు రక్షణ కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు. ఈ సందర్భంగా అధికారులతో కలిసి మత్తడి వెంట నడుచుకుంటూ కలెక్టర్ పలు కీలక ప్రాంతాలను పరిశీలించారు. మత్తడి ప్రవహిస్తున్నందున కట్టపై ఎలాంటి వాహనాలు ప్రజలు నడవకుండా, పిల్లలు రాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం రైల్వే ట్రాక్ అండర్ పాస్ వద్ద వరద నీటి నిల్వను, రిటైనింగ్ వాల్స్ లను, స్లాబ్, మురుగు నీటిని కలెక్టర్ పరిశీలించి తగు చర్యలు తీసుకోవాల్సిందిగా రైల్వే అధికారులకు సూచించారు. కలెక్టర్ వెంట ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సునీత, డ.ఈ గణేష్ జే ఈ హమీద్ తదితరులు ఉన్నారు.

## స్వాతంత్ర దినోత్సవ సంబరాలకు సిద్ధమైన కే.యూ




**జై భీమ్ న్యూస్ కే.యూ క్యాంపస్**

స్వాతంత్ర దినోత్సవ సంబరాలకు సిద్ధం అవుతున్న కాకతీయ యూనివర్సిటీ" విశ్వవిద్యాలయ ఉద్యోగుల క్రీడలు పూర్తీ చేసుకొని, విజేతలు బహుమతులు అందుకోవటానికి సిద్దంగా ఉన్నారు, అదే విధంగా ముఖ్య అతిది, వైస్ ఛాన్సలర్ ఆచార్య కే.ప్రతాప్ రెడ్డి విచ్చేసి జాతీయ జెండా ను ఎగురవేస్తారు, నేషనల్ కాడేట్ కార్ప్సు, కాడేట్ లు మార్చ్ ఫాస్ట్ చేపట్టనున్నారు అని రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం ఒక ప్రకటనలో తెలిపారు.

## భారీ వర్షాలతో జంటనగర జలాశయాలకు జలకళ

**మూసీకి వరదతో ప్రమాదకరంగా పలుప్రాంతాలు**

**నీట మునిగిన పురానాపూల్ స్మశాన వాటిక**

**హైదరాబాద్,ఆగస్ట్14(జై భీమ్ న్యూస్):**

భారీ వర్షాలకు హైదరాబాద్‌లోని జలాశయాలు నిండుకుండలా మారాయి. జంట నగరాలకు తాగు నీరు అందించే హిమాయత్ సాగర్ జలకళను సంతరించుకుంది. జలాశయానికి వరద ప్రవాహం పెరగడంతో 9 గేట్ల ద్వారా నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. హిమాయత్ సాగర్ డ్రోన్ దృశ్యాలు కనువిందు చేస్తున్నాయి. హైదరాబాద్‌లో భారీ వర్షాలకు మూసీ పరివాహకంలోని పలు కాలువలు పొంగుతున్నాయి. హిమాయత్ సాగర్ నుంచి భారీగా వరద నీరు వస్తుండటంతో మూసీలో ప్రవాహం పెరిగింది. దీంతో పురానాపూల్ శ్మశాన వాటిక నీట మునిగింది. ఫలితంగా అక్కడ జరగాల్సిన అంత్యక్రియల కు విఘాతం కలిగింది. శవాలకు కాల్చేందుకు ఉపయోగించే కట్టెలు నీటిలో తేలియాడుతున్నాయి. వర్షాల కారణంగా అంబర్‌పేటలోని మూసారాంబాగ్ బ్రిడ్జికి ఆనుకొని గత మూడు రోజులుగా వరద ప్రవహిస్తోంది. బ్రిడ్జి వద్ద వరద ప్రవాహాన్ని తగ్గించడం కోసం మూసీలో పేరుకుపోయిన గుర్రపుడెక్క, బురద మట్టిని హైడ్రా సిబ్బంది తొలగిస్తున్నారు. భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో వరద నీరంతా ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్‌లోకి చేరుతుండటంతో నిండుకుండగా మారాయి. దీంతో జలమండలి అధికారులు.. హిమాయత్ సాగర్ గేట్లను ఎత్తి మూసీలోకి వరద నీటిని వదిలారు. దీంతో మూసీ నది ఉధృతంగా ప్రవహిస్తోంది. బాపుఘాట్, జియాగూడ, పురానాపూల్, నయాపూల్, ఛాదర్ ఘాట్, ముసారాంబాగ్ వద్ద మూసీ ఉరకలెత్తుతోంది. జియాగూడ, పురానాపూల్ వద్ద పరివాహక ప్రాంతాలను వరద నీరు ముంచెత్తింది. జియగూడ బైపాస్‌లోకి వరద రావడంతో ఆ మార్గంలో రాకపోకలు నిలిచిపోయాయి. అటువైపు ఎవరూ వెళ్లకుండా పోలీసులు బారికేడ్లు ఏర్పాటు- చేశారు. మూసీని అనుకొని ఉన్న పలు ఆలయాలు, శ్మశాన వాటికల్లోకి వరద నీరు చేరింది. ఛాదర్‌ఘాట్ వద్ద చిన్న వంతెనను తాకుతూ మూసీ ప్రవహిస్తోంది. మరోవైపు ముసారాంబాగ్ వద్ద వంతెనపై నుంచి వరద నీరు ప్రవహిస్తుండటంతో రెండు రోజుల నుంచి పూర్తిగా రాకపోకలను నిలిపివేశారు.



# పరదా సినిమా అందరినీ అకట్టుకుంటుంది

**నటి అనుపమా పరమేశ్వరన్ విశ్వాసం**

'పరదా' సినిమాతో ప్రేక్షకులను పలకరించేందుకు సిద్ధమయ్యారు నటి అనుపమ పరమేశ్వరన్. ఆమె ప్రధానపాత్రలో ప్రవీణ్ కండ్రేగుల దర్శకత్వం వహించిన ఈ చిత్రం ఆగస్టు 22న విడుదలకు సిద్ధమైంది. దీని ప్రచారంలో భాగంగా వరుస ఇంటర్వ్యూలు ఇస్తూ అనుపమ తన కెరీర్‌కు సంబంధించిన విషయాలను పంచుకుంటున్నారు. తాజాగా ఆమె మాట్లాడుతూ గతంతో పోలిస్తే ఇప్పుడు తాను ఎంతో మారినట్లు- చెప్పారు. ఇండస్ట్రీలో కొనసాగడం చాలా కష్టం. ఒక్కోసారి హీరోయిన్స్ అడిగే చిన్న చిన్న విషయాలను కూడా చిత్రబృందం సీరియస్‌గా తీసుకుంటుంది. గతంలో ఇలాంటి సంఘటనలు చాలా ఎదుర్కొన్నాను. వాళ్లకు నచ్చని విషయాలు చెబితే వెంటనే పొగరు అని అంటారు. చిత్రీకరణ అనుకున్న సమయానికి ఎందుకు ప్రారంభించలేదని అడిగితే యాటిట్యూడ్ ఉందని అంటారు. గతంలో ఇలాంటివి నేను ఎన్నో చూశాను. ఉదయం 7 గంటలకల్లా రెడీ అయితే.. 9.30 వరకు చిత్రీకరణ ప్రారంభించరు. కో స్టార్స్ ఆలస్యంగా వస్తారని తెలిసినా.. నేను మాత్రం ఏడు గంటలకల్లా సిద్ధంగా ఉండాలి. వాళ్ల కోసం గంటన్నర ఎదురుచూడాలి. ఇదే విషయాన్ని టీ-మ్‌ను అడిగితే పొగరు ఎక్కువైంది అని అంటారు. అలా ఎవరైనా అంటే ఒకప్పుడు బాధపడేదాన్ని.. ఇప్పుడు పట్టించుకోవడం మానేశాను అన్నారు. ఆ గంటన్నరలో సినిమాకు సంబంధించిన ఎన్నో విషయాలు చర్చించుకోవచ్చు. ఇదే విషయం దర్శకనిర్మాతలతో చెబితే 'నా డబ్బులు కదా నీకెందుకు' అంటారు. ఒకవేళ ఇదే విషయం హీరోలు చెబితే వాళ్లకు ఇలాంటి సమాధానం చెప్పరు. ఇండస్ట్రీలో మాత్రమే కాదు.. బయట కూడా ఇదే పరిస్థితి ఉంది. మహిళలను ఇలానే చూస్తారని అనుపమ పరమేశ్వరన్ తెలిపారు. 'పరదా' కచ్చితంగా హిట్ కావాలని తాను కోరుకుంటు-న్నట్లు- చెప్పారు. కమర్షియల్‌గా హిట్ అయితేనే భవిష్యత్తులో ఇలాంటి చిత్రాలు మరిన్ని వస్తాయని అన్నారు.

# పుష్ప పాటకు బాలయ్య స్టెప్పులు

బాలయ్య మరోసారి తన ఎనర్జీతో అభిమానులను ఉర్రూతలూగించారు. ప్రముఖ నిర్మాత, 'ఆహా' ఓటీటీ అధినేత అల్లు అరవింత్ కలిసి ఓ కార్యక్రమంలో పాల్గొన్న బాలయ్య, వేదికపై తెగ సందడి చేశారు. ఈ ఈవెంట్‌లో బాలయ్య, అరవింద్ సహా పలువురు ప్రముఖులు ఫుల్ ఫార్మల్ డ్రెస్‌లో స్టేజ్ పై కనిపించారు. మరింత విశేషం ఏంటంటే, వీరంతా మెడలో నిమ్మకాయల హారాలు ధరించి కనిపించారు. ఇక ఈ కార్యక్రమంలో పుష్ప2కి సంబంధించిన ఎనర్జిటిక్ పాట ప్లే అయ్యే క్రమంలో, బాలయ్య తనదైన స్టైల్‌లో తొడకొడుతూ, చిల్ అవుతూ ఆడియన్స్‌కి వినోదం పంచారు. ఇక వేదికపై ఉన్నవారందరూ 'పుష్ప' సినిమా సిగ్నేచర్ మూవ్‌ను రిపీట్ చేస్తూ సర్‌ప్రైజ్ చేశారు. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. 'బాలయ్య బాబు తగ్గేదేలే!' అంటూ నెటిజన్లు కామెంట్లు-పెడుతున్నారు. 'ఆహా'లో బాలయ్య హోస్ట్‌గా బాగా హిట్ అయిన టాక్ షో 'అన్‌స్టాపబుల్ విత్ ఎన్బీకే' కొనసాగుతున్న సంగతి తెలిసిందే. ఈ షో ద్వారా బాలయ్య టీ-వీ ఆడియన్స్‌కూ మరింత దగ్గరయ్యారు. ఈ నేపథ్యంలో, బాలయ్య - అల్లు అరవింద్ ఒకే వేదికపై కనిపించడం ఫ్యాన్స్‌కు హుషారు తెప్పించింది. వీరిద్దరూ కలసి ఓ సినిమా చేయాలన్న డిమాండ్ సోషల్ మీడియాలో ఊపందుకుంటోంది.



# ఓట్ చోరీపై నిరసన ర్యాలీ

**ఓటర్ల జాబితాలో అక్రమంగా ఓటర్లను తొలగించడాన్ని నిరసన**

**జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ**

**వరంగల్ జిల్లా జై భీమ్ న్యూస్**

ఓటర్ల జాబితాలో అక్రమంగా ఓటర్లను తొలగించడాన్ని నిరసిస్తూ రాష్ట్ర పిసిసి ఆదేశాల మేరకు వరంగల్ నగరంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ ఆధ్వర్యంలో ఓట్ చోరీ పై నిరసన కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా వరంగల్ చౌరస్తా నుండి హెడ్ పోస్ట్ ఆఫీస్ సెంటర్ వరకు కొవ్వొత్తులతో నిరసన ర్యాలీని నిర్వహించారు. ర్యాలీని ఉద్దేశించి స్వర్ణ మాట్లాడుతూ ఓటర్ల జాబితాలో పారదర్శకత ప్రదర్శించాలని, క్లీన్ ఓటర్ జాబితాను ప్రజల ముందు ఉంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో 20 వ డివిజన్ కార్పొరేటర్ గుండేటి నరేంద్ర కుమార్, 25 డివిజన్ కార్పొరేటర్ బస్వరాజు శిరీష శ్రీమన్,జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కొరివి పరమేశ్వర్, వరంగల్ తూర్పు




యూత్ అధ్యక్షులు సలీం, వరుణ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గోరంట్ల రాజు, ఎన్.ఎస్.యు.ఐ నగర మాజీ అధ్యక్షుడు చాగంటి శ్రీనివాస్, మాజీ కార్పొరేటర్లు తత్తరి లక్ష్మణ్, జన్ను రవి, బిల్లా శ్రీకాంత్, ధూపం సంపత్, జన్ను అరుణ్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు కరాటే ప్రభాకర్, భైరబోయిన చంద్రమౌళి, సందెల దామోదర్, గజ్జల లింగమూర్తి, ఆరెల్లి రవి, తోట బాలరాజు, చిరంజీవి, జన్ను వేణు, మార్త ఆంజనేయులు, కేశెట్టి వేణు తిరుపతి, వెల్దండి లక్ష్మణ్, జన్ను శ్యామ్, ఇమ్రాన్ ఇతర కాంగ్రెస్ నాయకులు ఈ ర్యాలీలో పాల్గొన్నారు.

# టెస్కాబ్ చైర్మన్‌గా మార్నేని మరో అరునెలలు పొడిగింపు

**ప్రత్యక్ష ప్రజాసేవకు మార్నేని జీవితం అంకితం**

**పేరు మోసిన సమస్యల పట్ల ఆపద్బాంధవుడిలా ఆదుకుంటున్నాడు**

**విమర్శలు ప్రతి విమర్శలకు తనప్రజాసేవే సమాధానం**

**సమస్యల పట్ల అత్యంత క్షేత్రస్థాయిలో అధ్యయనం చేయగల సమర్థవంతమైన నాయకుడు**

**కుల మత వర్గ బేధం లేకుండా రాజకీయాలకతీతంగా సేవలందిస్తున్న మార్నేని**

**ప్రజాసేవలో విస్తృతంగా గాలింపు చర్యలు చేపడుతూ ప్రజల మధ్య జీవిస్తున్నాడు**

**హనుమకొండ, (జై భీమ్ న్యూస్)**

అతనో పేరుమోసిన రాజకీయ నాయకుడి పేరు మార్నేని రవీందర్ రావు నిజాయితీ,నిబద్ధత కలిగిన సేవకు నిరాడంబరమైన నిస్వార్థపు సేవలందిస్తూ బడుగు బలహీన పేద వర్గాలకు కొన్ని సంవత్సరాలుగా విభిన్నమైన సేవలు చేస్తున్నారు.తన రాజకీయ సేవల్లో విభిన్న పరిణామాలు చోటుచేసుకుని అవమానాలు ,అవహేళలను,భరించి సామాన్య ప్రజలకు తన వ్యక్తిగత జీవన విధానంపై విశ్వాసం కలిగే విధంగా తెలంగాణ రాష్ట్ర సహకార అపెక్స్ బ్యాంకు(టెస్కాబ్) చైర్మన్‌గా హనుమకొండ జిల్లాకు చెందిన మార్నేని రవీందర్‌రావు మరో ఆరు నెలలు నియమితులయ్యారు.తెలంగాణ రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి ప్రభంజనం సృష్టిస్తున్న సమయంలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ తెలంగాణ ప్రజలకు ఇచ్చిన సంక్షేమ పథకాలను ఉన్నత స్థాయిలో ప్రజలకు చేరవేయడంలో తన జ్ఞానం ,తన పరిజ్ఞానం కాంగ్రెస్ పార్టీ బలం, సంక్షేమ పథకాల అమలుపరిచేలాంటి అంశాలతోపాటు ప్రజలకు అపారమైన నమ్మకం కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివిధ దశల్లో హంగుహార్భాటం, ప్రచారం లేకుండా ,నేరుగా అర్హులైన పేద కుటుంబాల గడపగడపకు అందిస్తూ తన ఆదర్శవంతమైన సేవలు కొనసాగిస్తున్నారు.గ్రామ గ్రామాన ప్రజల యొక్క లోతైన కష్టాలపై అనుభవం కలిగిన నాయకునిగా మార్నేనికి ప్రతి సమస్యపై అవగాహనతో పరిష్కరించే జ్ఞాన,శక్తి సామర్థ్యాలు పుష్కలంగా ఉన్నాయి. ప్రజాసేవకు అనుగుణంగా తన జీవితంలో ఎదుర్కొన్న కరుడుగట్టిన కష్టబోతు సమస్యల పట్ల ఒంటరివాడై పోరాటం చేసి సమస్యను అధిగమించిన అనుభవం నేడు తన రాజకీయ జీవితంలో ప్రజలు ఎదుర్కొంటున్న కష్టతరమైన సమస్యలను అలవోకగ పరిష్కార మార్గంచేసి చూపుతున్నారు.సామాన్య ప్రజల కష్టం తెలిసిన నాయకునిగా ఉన్నతమైన పేరుప్రఖ్యాతలు కలిగివున్నప్పటికీ ప్రజాసేవలో కష్టబోతూ పాత్రను పోషిస్తున్నందుకు ప్రజలు గర్వపడుతున్నారు.



# ఇద్దరు హీరోల చిత్రం వార్-2

**హృత్రిక్‌తో పోటీపడి నటించిన ఎన్టీఆర్**

ఈ ఏడాది ప్రేక్షకులు అత్యంత ఆసక్తిగా ఎదురు చూస్తున్న భారతీయ సినిమాల్లో 'వార్ 2' ఒకటి. హృత్రిక్ రోషన్ సినిమా అయినా, ఎన్టీఆర్ ఉండడంతో కొత్త ఉత్సాహాన్ని ఇచ్చింది. ప్రముఖ నిర్మాణ సంస్థ యశ్‌రాజ్ ఫిల్మ్స్; స్పై యూనివర్స్‌లో భాగంగా రూపొందిన ఈ ఫ్రాంఛైజీలోకి ఎన్టీఆర్; రావడంతో తెలుగు వారికి మరింత ప్రత్యేకంగా మారింది. అత్యంత భారీ చిత్రం 'బ్రహ్మాస్త్ర తర్వాత అయాన్ ముఖర్జీ దర్శకత్వం వహించిన ఈ యాక్షన్ థ్రిల్లర్ అద్భుతమనే చెప్పాలి. మాజీ ఏజెంట్ కబీర్ (హృతిక్ రోషన్) దేశం దృష్టిలో ఓ ద్రోహి. రా విభాగానికి చీఫ్ అయిన కల్నల్ సునీల్ లూథ్రా (అశుతోష్ రాణా)కి ఒకప్పుడు నమ్మిన బంటు-. అలాంటి కబీర్ రా కళ్లుగప్పి అజ్ఞాతంలో గడుపుతుంటాడు. ఓ కాంట్రాక్ట్‌లో భాగంగా జపాన్‌లో అత్యంత శక్తిమంతమైన ఓ వ్యక్తిని అంతం చేస్తాడు. ఆ తర్వాత అతనిపై కలి కార్టెల్ అనే ఓ అజ్ఞాతమైన అసాంఘిక శక్తి కన్నేస్తుంది. కబీర్‌ని తన కార్టెల్‌లో భాగం చేసుకుని భారతదేశాన్ని గుప్పెట్లోకి తీసుకోవాలనేది కలి పన్నాగం. ఆ కార్టెల్ మొదట కబీర్‌కి ఓ టాస్క్ అప్పజెబుతుంది. తనకి గాడ్ ఫాదర్ లాంటి సునీల్ లూథ్రాని అంతం చేయాలనేదే ఆ టాస్క్. చెప్పినట్టే ఆ పనిని పూర్తి చేస్తాడు కబీర్. దాంతో కబీర్‌ని ఎలాగైనా పట్టుకోవాలని రా కొత్త చీఫ్ విక్రాంత్ కౌల్ (అనిల్ కపూర్), భారత ప్రభుత్వం సోల్జర్ విక్రమ్ చలపతి (ఎన్టీఆర్) నేతృత్వంలో ఓ బృందాన్ని రంగంలోకి దింపుతుంది. ఆ బృందంలో లూథ్రా కూతురు వింగ్ కమాండర్ కావ్య లూథ్రా (కియారా అద్వాణీ) కూడా ఒకరు. మరి కబీర్ కోసం విక్రమ్ బృందం మొదలుపెట్టిన వేట ఎలా సాగింది? కబీర్ దేశద్రోహిగా ఎందుకు మారాడు? అతనికీ, కావ్యకీ ఉన్న సంబంధం ఏమిటి? కబీర్... లూథ్రాని చంపడం వెనక ఇతర కారణాలేమైనా ఉన్నాయా? కబీర్‌కి విక్రమ్ ఎవరో తెలిశాక ఏం చేశాడు? కలి కార్టెల్ వెనకున్న అజ్ఞాత శక్తులు ఎవరు? తదితర విషయాలు ఆసక్తికరంగా మలిచారు. ఈ సినిమా ప్రకటించినప్పటి నుంచీ ఈ కథలో హీరో ఎవరు? విలన్ ఎవరనే ప్రశ్నే ఎక్కువగా అభిమానుల నుంచి వ్యక్తమైంది. అయితే ఇది హీరో విలన్ల కథ కాదు, ఇద్దరు హీరోల కథ అని ఆరంభ సన్నివేశాలతోనే చెబుతూ సినిమాని మొదలుపెట్టాడు దర్శకుడు. ఇద్దరు హీరోల పరిచయ సన్నివేశాలు విజిల్స్ కొట్టిస్తాయి. జపాన్‌లో హృతిక్ ఫైట్, నౌకలో ఎన్టీఆర్ యాక్షన్ ప్రథమార్ధంలో కీలకం. కబీర్ కోసం సోల్జర్ విక్రమ్ వేట మొదలు పెట్టినప్పటి నుంచి అసలు సిసలు వార్ మొదలవుతుంది. వారిద్దరూ ఒకరికొకరు ఎదురుపడటం, ఆ నేపథ్యంలో యాక్షన్ సన్నివేశాలు థ్రిల్‌ని పంచుతాయి. ముఖ్యంగా స్పెయిన్‌లో సాగే ఛేజింగ్, విరామానికి ముందు ఆకాశంలో విన్యాసాలు కట్టిపడేస్తాయి. విరామానికి ముందు సన్నివేశాల్లో మలుపు ద్వితీయార్థంపై ఆసక్తిని రేకెత్తిస్తాయి. ప్రథమార్థంలో యాక్షన్ హంగామానే ఎక్కువగా అనిపించినా, ద్వితీయార్థంలో కథలో భావోద్వేగ కోణాన్నీ ఆవిష్కరించే ప్రయత్నం చేశారు. విక్రమ్‌కీ, కార్టెల్‌కీ మధ్య సన్నివేశాలు ద్వితీయార్థానికి హైలైట్. ఇవన్నీ ఒకెత్తయితే, పతాక సన్నివేశాలు మరో ఎత్తు. రా విభాగం దావోస్‌లో ఒక పక్క ప్రధానిని రక్షించడం, మరోవైపు విక్రమ్, కబీర్ కలిసి చేసే అంతిమ పోరాటం ప్రేక్షకుడిని లీనం చేస్తాయి. పతాక సన్నివేశాల్లో భావోద్వేగాలూ ఆకట్టుకుంటాయి. కథని ముగించిన తీరు కూడా మెప్పిస్తుంది. కబీర్ పాత్రలో హృతిక్ కనిపించడం కొత్త కాదు. 'వార్'కి కొనసాగింపుగా, ఆ పాత్రని అంతే సమర్థంగా ఇందులో పోషించాడు. యాక్షన్ హీరోగా ఆయన ÷-టసైల్, ఎన్టీఆర్‌తో కలిసి చేసిన పోరాటాలు, సలామ్ అనాలి పాటలో డ్యాన్సలు ఆకట్టుకుంటాయి. ఎన్టీఆర్ యాక్షన్ అవతారం ఈ సినిమాకి మరొక ప్రధాన ఆకర్షణ. ఇందులోని విక్రమ్ పాత్రలో ఒదిగిపోయారు. కియారా అద్వాణీ ఊపిరి ఊయలగా పాటలో తన అందంతో కట్టిపడేస్తుంది. అశుతోష్ రాణా, అనిల్ కపూర్, వరుణ్ బదోలా పాత్రలూ మెప్పిస్తాయి. సినిమా మొత్తం ప్రధానంగా హృతిక్, ఎన్టీఆర్ చుట్టూనే సాగుతుంది. దాంతో మిగిలిన పాత్రలకి పెద్దగా ప్రాధాన్యం దక్కలేదు.




HEAD OFFICE FLAT NO 101 2ND FLOOR SADGURU APTS BEHIND BAZAR THARANKA SEC BAD 500017,
HYDERABAD TELANGANA STATE OFFICE
PHONE NUMBER 9603437744, 7729045143,9441015254,7893948284 EMAIL : JAIBHEEMTVINDIA@GMAIL. COM, WEBSITE: WWW.JAIBHEE,TV.COM